నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం ఫిబ్రవరి 4, 2025


# ఉమ్మడి వరంగల్‌లో...
# తగ్గుతున్న మిర్చి సాగు

**ఐదేళ్లలో 1.10లక్షల ఎకరాల తగ్గుదల**

**ధరల తగ్గుదలతో..సాగు తగ్గుదల**

**చీడ, పీడలతో పరేషాన్**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నానాటికి మిర్చి సాగు తగ్గుముఖం పడుతుంది. వరంగల్ జిల్లాలోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో పలు గ్రామాల్లో చపాట రకం మిర్చి అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యంత డిమాండ్ వున్న రకం. ఈ రకం మిర్చి సాగు సైతం తగ్గుతుండడం విశేషం. 2020-21లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2.30లక్షల ఎకరాల్లో మిర్చిని సాగు చేశారు. 2023-24లో 1లక్షా37వేల ఎకరాల్లో మిర్చి సాగు చేయగా, ఈ ఏడాది కేవలం 1లక్ష ఎకరాల్లో మాత్రమే మిర్చిని సాగు చేస్తుండడం గమనార్హం. ఐదేళ్లలో భారీగా విస్తీర్ణం తగ్గడం విస్మయాన్ని కలిగిస్తుంది. వరంగల్ జిల్లాలో మాత్రమే గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 508 ఎకరాల్లో మిర్చిసాగు అధికంగా సాగు చేసినట్టు కనిపిస్తుంది. మిగిలిన 5 జిల్లాల్లో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో సోమవారం మిర్చి 18వేల బస్తాలు వచ్చాయి. ఇందులో 10వేల 'తేజ' రకం మిర్చి ఎగుమతులకు పంపించేదే కావడం గమనార్హం. ఇక్కడి నుండి చైనా, థాయిల్యాండ్‌లకు ఈ మిర్చి రకాన్ని వ్యాపారులు ఎగుమతి చేస్తున్నారు. దిగుబడులు పడిపోవడంతో రైతులు సాగును తగ్గించారు. ఇండోనేషియా ప్రభుత్వం మిర్చి దిగుమతులకు అనుమతులు ఇవ్వలేదని వ్యాపారులు చెబుతున్నారు. ఒకవేళ ఆ ప్రభుత్వం అనుమతులు ఇస్తే ఇండోనేషియాకు 'తేజ'రకం మిర్చిని ఎగుమతి చేస్తామంటున్నారు. మిర్చిని ఆశిస్తున్న వైరస్, నల్లతామర చీడపీడలతో రైతులు పెద్ద ఎత్తున నష్టాలబారిన పడి మిర్చి సాగుకు స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయంగా వరి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారు. దీంతో మిర్చి సాగు ఉమ్మడి వరంగల్ జిల్లాలో గణనీయంగా తగ్గింది.



**తగ్గుతున్న మిర్చి ధరలు**

మార్కెట్‌లో మిర్చి ధరలు గణనీయంగా తగ్గుతుండడం వల్ల రైతులు మిర్చి సాగుకు వెనుకంజ వేస్తున్నట్లు స్పష్టంగా గోచరిస్తుంది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో 2021నుండి 2025 ఫిబ్రవరి మాసాల్లో మిర్చి ధరలను పరిశీలిస్తే ధరల పతనం స్పష్టంగా కనిపిస్తుంది. 2021 ఫిబ్రవరిలో మిర్చి ధరలు రూ.8 వేల నుండి 12 వేలుంటే, 2022 ఫిబ్రవరిలో 11వేల నుండి 18వేల ధర వుంది. 2023 ఫిబ్రవరిలో 13 వేల నుండి 17వేలు, 2024 ఫిబ్రవరిలో రూ.14 వేల నుండి రూ.18వేలు ధర వుండగా, 2025 ఫిబ్రవరిలో రూ.12వేల నుండి రూ.13 వేల ధర వుంది.

**వరంగల్‌లో మినహా అన్ని జిల్లాల్లో తగ్గుముఖం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మిర్చి సాగు వరంగల్ జిల్లాలో మినహా మిగతా 5జిల్లాల్లో సాగు గణనీయంగా తగ్గింది. వరంగల్ జిల్లాలో మాత్రమే గత ఏడాదితో పోల్చితే ఈసారి 508 ఎకరాల్లో మిర్చి సాగు జరుగుతుంది. హన్మకొండ జిల్లాలో ఏకంగా 5వేల 700ఎకరాల సాగు తగ్గింది. ఈ జిల్లాలో 14 మండలాల్లో కేవలం మూడు మండలాలు పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో మాత్రమే మిర్చి సాగు చేస్తుండడం గమనార్హం. జనగామ జిల్లాలోనూ 919ఎకరాల్లో మిర్చి సాగు తగ్గింది.

**మహబూబాబాద్‌లో గణనీయంగా తగ్గిన మిర్చి సాగు**

మహబూబాబాద్ జిల్లాలో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 22వేల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గింది. ఐదేళ్ల క్రితం ఈ జిల్లాలో 2లక్షల ఎకరాల మిర్చి సాగయింది. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఒకప్పుడు మిర్చిని పెద్ద ఎత్తున రైతులు సాగు చేసేవారు. ఇప్పుడు ఈ రెండు జిల్లాల్లోనూ మిర్చి సాగు తగ్గిపోవడం గమనార్హం. ములుగు జిల్లాలో తాడ్వాయి, ఏటూర్‌నాగారం, మంగపేట మండలాలతో పాటు వాజేడు, వెంకటాపురం మండలాల్లో మిర్చిని గణనీయంగా సాగు చేస్తారు. ఈ జిల్లాలోనూ ఈ సారి 5వేల 800ఎకరాల్లో సాగు తగ్గడం విస్మయాన్ని కలిగిస్తుంది. భూపాలపల్లి జిల్లాలో 4వేల300 ఎకరాల్లో మిర్చి సాగు తగ్గింది. ఈ జిల్లాలో భూపాలపల్లి, కాటారం, మహాముత్తారం, మహదేవ్‌పూర్, మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో మిర్చిని గణనీయంగా పండించేవారు.

**నల్లతామరతో పడిపోయిన దిగుబడులు**

గత రెండు, మూడేళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నల్లతామరతో మిర్చి దిగుబడులు గణనీయంగా పడిపోయాయి. ఫలితంగా సాగు విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. నల్లతామరను నివారించడానికి పెద్దఎత్తున మందులు పిచికారి చేయడంతో మిర్చిపై పెట్టుబడులు సైతం గణనీయంగా పెరిగిపోయి అప్పులుపాలై మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడిన రైతులు జిల్లాలో వున్నారు. రాయపర్తి మండలంలో గత రెండేళ్ల క్రితం యువ రైతులు నల్లతామర నష్టాలతో దిగుబడి రాక అప్పులు తీర్చే దారిలేక పురుగుమందు తాగి తనువు చాలించిన సంఘటన చోటు చేసుకుంది.

**చీడ, పీడలతో తీవ్ర నష్టం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మిర్చిపై థ్రిప్స్, ముడుత, నల్లతామర వంటి తెగుళ్లు పెద్ద మొత్తంలో ఆశించడంతో దిగుబడి గణనీయంగా తగ్గింది.ఈ క్రమంలో రైతులు చీడ, పీడల నివారణకు బయో పెస్టిసైడ్స్‌ను విరివిగా వాడి తీవ్రంగా నష్టపోయారు. మిర్చిపై పెట్టుబడులు పెరిగాయి.ఈ క్రమంలో ఈ నష్టాలను అధిగమించడానికి రైతులు మిర్చిని వదిలి ప్రత్యామ్నాయంగా వరి, మొక్కజొన్న సాగుకు మొగ్గారు. ఈ క్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది.

కంచ సదానందం
(మిర్చి వ్యాపారి, వరంగల్)

## నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం

**కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా**

నవతెలంగాణ-వర్ధన్నపేట

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు నిర్లక్ష్యంపై ఆందోళన చేశారు.దీంతో వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. వర్ధన్నపేట ఎస్సై చందర్ రాజు, పోలీసు సిబ్బందితో వచ్చి ఆందోళనను విరమింప చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 8మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు.పలు ప్రాజెక్టులు, పథకాలకు, నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, మాజీ కౌన్సిలర్లు, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను,మార్కెట్ డైరెక్టర్లు యెద్దు శ్రీనివాస్, మల్యాల దేవేందర్, టెంపుల్ డైరెక్టర్ బండి సరిత, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుముల్ల భాస్కర్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు తూళ్ల రవి,టౌన్ నాయకులు సిలివేరు శ్రీధర్ పాల్గొన్నారు.



**పర్వతగిరి :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చేది గుండు సున్నా మాత్రమేనని, గత యేడాది బడ్జెట్ లాగానే వుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు వినయ్,అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి సర్వర్, ఎస్సీ సెల్ నాయకుడు నరకుడు రవీందర్, మైనార్టీ మహిళా సభ్యురాలు షేక్‌సుల్తాన్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి లో స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలె క్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఆర్‌ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఆర్డీఓ కౌసల్యదేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతితో కలసి ప్రజల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు (103)రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. అందులో భూ సంబంధిత సమస్యలపై 34, కలెక్టరేట్ 16, డీఆర్డీఓ-4, జీడబ్ల్యూఎంసి-7,పోలీసు శాఖ-7,దరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపైన దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఓపెన్ టు ఆల్ కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో వరంగల్ నగరంలోని శాంతినగర్ ప్రాంతానికి చెందిన సన్ రైస్ గ్లామర్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బాశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పాఠ శాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భాశెట్టి వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బాశెట్టి శారద మాట్లాడుతూ ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ వద్ద జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రూపాదేవి, అయేషా, కృతిక, వర్షిత్, అద్వైత, భువనేశ్వర్, రుచికేశ్వర్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రౌన్జ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువు, వ్యాయామంతో పాటు ఆత్మ రక్షణకోసం కరాటే ఎంతో అవసరమన్నారు. కరాటే వలన శారీరక దఢత్వానికి, మానసిక ఉల్లాసానికి, శరీర సౌష్టవాన్ని పెంపొందించుటకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటి వీరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కన్సల్టెన్సీ అండ్ ట్రావెల్స్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతి వ్యాపారం చట్టబద్ధతతో కూడిన వ్యాపారాలు చేయాలని వర్ధన్నపేట ఎస్సై బి చందర్ అన్నారు. సోమవారం పట్టణానికి చెందిన కంజర్ల మహేష్ నూతన కన్సల్టెన్సీ అండ్ ట్రావెల్స్ రియల్ ఎస్టేట్ సముదాయాన్ని స్థానిక ఎస్సై బి చందర్ నాయక్ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బొక్కల గణేష్, మాదిగ ఐక్యవేదిక సంక్షేమ సంఘం వ్యవస్థాక వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు మిద్దెపాక రవన్న, జన్ను రాములు, వర్ధన్నపేట పదవి డివిజన్ కౌన్సిలర్ మాజీ తుమ్మల రవీందర్, మూడో డివిజన్ మాజీ కౌన్సిలర్ అనిత సత్యం, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జంగిరి భాస్కర్, జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, బీసీ సంఘం నాయకులు మామిళ్ల చెన్నయ్య, కొండేటి సంపత్, మాజీ డైరెక్టర్ మార్త సారంగపాణి, జామా మసీద్ ప్రెసిడెంట్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన ఎమ్మెల్యే జన్మదిన సంబరాలు

**పరీక్ష ప్యాడ్స్, గిరిజనులకు దుప్పట్లు పంపిణీ**

నవతెలంగాణ-రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి జన్మదిన వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి విచ్చేయగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. పూల గుచ్చాలు, శాలువాలతో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. తదుపరి జింకురం తండాలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే పాటుపడతానని,పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాయపర్తి మండల ప్రజల ఆదరాభిమానాలను ఎల్లప్పుడూ మరువనని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో రాణించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నవతెలంగాణ-వరంగల్

భవిష్యత్తులో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.పీఎంశ్రీ పథకం ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో పీఎం శ్రీ పథకం కింద జిల్లాలో ఎంపికైన 16ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నిధులు, చేసిన వివిధ అభివృద్ధి పనులు, తదితర అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండేలా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ఈ పథకానికి సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహణకు జిల్లాకు ఇప్పటి వరకు కోటి22లక్షల 38వేలు మంజూరయ్యాయని అన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు లేబోటరీలు, లైబ్రరీల ఏర్పాటు, ఫిజికల్ ఫిట్నెస్‌ను పెంపొందించేందుకు, గ్రీన్ స్కూల్, వెజ్ కిచన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లో అమ సరమైన మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో స్టడీ టూర్ కొరకు వెంటనే ప్రణాళికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, సెక్టోరల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.



## గురుకులాలను సందర్శించిన అధికారుల బృందం

**బోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులతో విచారణ**

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో ఆదివారం కలెక్టర్ విస్తృత పర్యటన, గురుకులాల తనిఖీ అనంతరం అధికారుల బృందంకు మళ్లీ సందర్శించి రికార్డులను తనిఖీ చేయాలని ఆదేశించడంతో సోమవారం అధికారుల బృందం గురుకులాలను సందర్శించారు. నెక్కొండ మండలంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ గురుకులం, ఆదర్శ పాఠశాల హాస్టళ్లను అధికారుల బృందం సందర్శించి రికార్డులను పరిశీలించి, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి అనురాధ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఏంఈఓ రత్నమాల, డిఈఓ కార్యాలయం అధికారుల బృందం గురుకులాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతో పాటు కలెక్టర్ సందర్శనలో గుర్తించిన అంశాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. స్టాక్ నిల్వలు, రిజిష్టర్లు సక్రమంగా చేపట్టేలా, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూసేలా, సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.



## సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి**

నవతెలంగాణ-వరంగల్

సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై, విద్యార్థి చితకబాదిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నర్సంపేట పట్టణ పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకొని విద్యార్థికి న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అందించాల్సిన నూతన డైట్ మెనూ పెట్టని సంక్షేమ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



## కేంద్ర బడ్జెట్‌తో కార్పొరేట్లకు లాభాలు.. పేదలకు భారాలు

**- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల**

**- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన**

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలంగా, పేదలపై భారాలు మోపేలాఉందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు. సోమవారం ఖిలా వరంగల్ చమన్ వద్ద కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, సిఐటియు, ఐద్వా, పిఎన్ఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను విస్మరించిందని, బడా కార్పొరేట్ బాబులకి భారీ రాయితీలు కల్పిస్తూ దేశంలో సామాజిక అవసరాలకుగాను, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళలు యువత విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యకతం చేశారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎలాంటి కేటాయింపులు లేవని మండిపడ్డారు.కార్మికులకు రైతులకు వ్యవసాయ రంగానికి అరకొర నిధులు కేటాయించారని మొత్తం రూ.50,65,345 లక్షల కోట్ల బడ్జెట్‌లో కార్పొరేట్ వర్గానికే ఎక్కువ రాయితీలు ఇచ్చేందుకు మొగ్గు చూపారని తీవ్రంగా విమర్శించారు. సామాజిక మౌలిక వసతులపై కంటితుడుపు చర్యగా బడ్జెట్ ఉందని, తక్షణమే ఈ బడ్జెట్‌పై పున సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యార ప్రశాంత్, చుక్క ప్రశాంత్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య పాల్గొన్నారు.



## పాత ముగ్దుంపురం ఎటు వైపు..?

**ఇంకా నర్సంపేటలోనే కొనసాగింపు..**

**వివాదంగా విలీనం..విభజన..!**

**గురిజాల ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోకి పాత ముగ్దుంపురం**

**నోటిఫైడ్ చేయకుండనే మున్సిపాలిటీలో విలీనం**

**సరిహద్దులు.. గందరగోళం..**

**సవాల్‌గా రెవెన్యూ గ్రామ విభజన..**

**ఆందోళనలో పాత ముగ్ధుంపురం గ్రామస్తులు..**

నవతెలంగాణ-నర్సంపేట

పాతముగ్దుంపురం గ్రామం ఎటు వైపు అనే సంధిగ్ధత నెలకొన్నది..మొన్నదాగా చెన్నారావుపేట మండలంలో..ఇప్పటిదాకా నర్సంపేట రెవెన్యూ మండలంలో కొనసాగుతూ వచ్చింది..చెన్నారావుపేట మండల కేంద్రంలోనే కలిసి ఉన్న పాత ముగ్దుంపురం గ్రామం తాజాగా మరో వివాదంలోకి నెట్టేశారు. ముగ్దుంపురం రెవెన్యూ గ్రామం కాస్తా ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైయింది. దీంతో పాటు మరో 7గ్రామాలు కూడా విలీనం చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం అధికారులు నర్సంపేట మండల ప్రజాపరిషత్ పరిధిలోని 11 ఎంపీటీసీ స్థానాలు 7స్థానాలకు సర్దుపాటు చేశారు. ముగ్దుంపురం పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామాన్ని గురిజాల ప్రాదేశిక నియోజకవర్గంలో విలీనం చేశారు. దీనిపై రెండు గ్రామాల ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. భౌగోళికంగా పాత ముగ్దుంపురం గ్రామం గురిజాలకు దూరమైనప్పటికీ తప్పని పరిస్థితిలో కలుపాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. గతంలో చెన్నారావుపేట మండల పరిధిలో ఉన్న ఈ రెండు గ్రామాలు, గురిజాల రెవెన్యూ గ్రామం నర్సంపేట మండలంలో విలీనం చేయగా వీటి పరిధిలోని దూరం ఉన్న గ్రామాలు కూడా అనివార్యంగా కలిసిపోయాయి. అప్పట్లో పాతముగ్దుంపురం గ్రామస్తులు రోడ్డెక్కి రాస్తారోకో ఆందోళనలు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆ తర్వాత కిందటి ఎమ్మెల్యే పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేటలో కలుపాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఎన్నికలకు ముందు సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసినా అది ఇప్పటిదాకా ఆచరణలో అమలుకు నోచుకోలేదు. తాజాగా ముగ్దుంపురం రెవెన్యూ గ్రామం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో పాతముగ్దుంపురం గ్రామ పరిస్థితి ఎటు వైపు అనే సందిగ్ధత తిరిగి తెరమీదికొచ్చింది. రెవెన్యూ నోటిఫైడ్ చేయక ముందే ముగ్దుంపురం గ్రామాన్ని విలీనం చేయడం ద్వారా పాతముగ్దుంపురం గ్రామం కూడా మున్సిపాలిటీలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే రెవెన్యూ మండలం ఒక వైపు.. పోలీసుస్టేషన్ మరో వైపు కొనసాగుతుండగా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తాజాగా మున్సిపాలిటీలో విలీనం ఎటు వైపు దారి తీస్తుందోననే ఆందోళన గ్రామస్తులను పట్టిపీడిస్తుంది.




**తెరమీదకు రెవెన్యూ గ్రామాల విభజన పేచీ..!**

మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ ఆయా గ్రామాల సరిహద్దు వివాదం రేపుతుంది.. రాష్ట్రంలో ఇప్పటి వరకు రెవిన్యూ గ్రామాలను విభజన చేయలేదు. పలు గ్రామాలను విభజన చేయాలని ప్రతిపాదన చేయడం కూడా సాధ్యం కాకుండా పోయాయి. ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామం అక్కంపేటను రెవెన్యూ గ్రామాంగా చేయాలని ప్రభుత్వం భావించినా ఇప్పటికీ నోచుకోలేదు. మరో వైపు ఇప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు గ్రామాల సరిహద్దుల వివాద పంచాయితీ రగులుతూనే ఉంది. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఐనవోలు రెవిన్యూ గ్రామ పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామస్తులు ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం తమ గ్రామ పరిధిలోకి వస్తుందని ఆదాయంలో తమ వాటా కోసం పోరాడుతున్నారు. ఇటీవల నర్సంపేట మండలం మాధన్నపేట, నాగుర్లపల్లె గ్రామాల నడుమ శ్మశానవాటిక, బతుకమ్మ వేదిక స్థలాల వివాదం రాజుకుంది. రెవెన్యూ అధికారులు ఈ రెండు గ్రామాలను నోటిఫైడ్ చేసి సరిహద్దులను కేటాయించారు. ఇదిలా ఉంటే ముగ్దుంపురం రెవెన్యూ గ్రామ విభజన మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ముగ్దుంపురం రెవెన్యూ గ్రామాన్ని నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేశారు. దీని పరిధిలోని పాతముగ్ధంపురం గ్రామానికి , ముగ్దుంపురం గ్రామానికి నడుమ రెవెన్యూ సరిహద్దులను నోటిఫైడ్ చేయలేదు. ఇది చేయకుండనే విలీనం కాగా సరికొత్త వివాదం తెరమీదకొచ్చింది. పాత ముగ్దుంపురం గ్రామం చెన్నారావుపేట మండలంలో తిరిగి కలుస్తుందనే ఆశలతో ఇక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ మేరకు సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసినా అమలుకు నోచుకోలేదు. పంచాయతీ ఎన్నికల ముందు పునర్విభజనలో కలిపినా అనివార్యంగా ఇంతకు ముందులాగానే ముగ్దుంపురం రెవిన్యూ పరిధిలోనే కొనసాగాల్సి వస్తుంది. ఇలా అయితే పంచాయతీ చెన్నారావుపేట మండల పరిధిలోకి వెళ్లినా రెవిన్యూ సరిహద్దులు మాత్రం నర్సంపేట మండలంలోనే యధావిధిగా కొనసాగనుంది. ఈ వివాదాలు..సాంకేతిక అడ్డంకులను పరిష్కరించకుండనే ఆగమేఘాల మీద గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసి తమ గ్రామాన్ని ఎటు కాకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కొనసాగుతే భవిష్యత్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, భూముల రిజిస్ట్రేషన్‌లు, ఇతర ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పాత ముగ్దుంపురం గ్రామస్తులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. ఇప్పటికైనా సరిహద్దుల వివాదాలు ఉత్పన్నం కాకుండా ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

- ట్రెంగ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి

**నవతెలంగాణ-నక్కలగుట్ట**

2003 నుండి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలి ట్రెంగ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన ట్రెంగ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ 2023 జనవరి నుండి 2025 జనవరి వరకు పెండింగ్ లో ఉన్న 5 డీఏలతోపాటు, కొత్త పీఆర్ సి వెంటనే ప్రకటించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి లలో పరిమితి లేకుండా ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్, నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రస్తుతం రెవెన్యూశాఖలో గిరిదావర్‌లు గ్రామాల్లో సిబ్బంది లేక సతమతమవుతుంటే మట్టి, ఇసుక అక్రమ రవాణా చేసేవారిని అడ్డుకోవాలని కొన్నిజిల్లాలోని తహసిల్దారులు ఉద్దేశ్యపూర్వకంగా మౌఖిక ఆదేశాలను జారీ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగుల వేతనంలో ఆదాయ పన్ను 12. 75 లక్షల వరకు ఆదాయ పన్ను చెల్లింపు మినహాయింపు మంచి పరిణామమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, కోశాధికారి ఎండి సలీం పాషా, హనమకొండ, వరంగల్, జనగామ జిల్లాల అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, ఈ కస్నా నాయక్, మట్టపల్లి వెంకటేశ్వర్లు, సాంబరాజు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులగణన రిపోర్టు ఆమోదయోగ్యం కాదు

- బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బీసీ జనాభాను తక్కువ చేసి చూపించటం సరికాదని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు అన్నారు. సోమవారం బాలసముద్రంలో బీసీజాక్ జిల్లా చైర్మన్ దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ కులగణన రిపోర్టులో బీసీలను 46.25 శాతంగా చూపించటం అంటే బీసీల వాస్తవిక లెక్కలను మరుగుపరచడమేనని అన్నారు. 2015లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 51 శాతం ఉన్నారని చెబితే పదేళ్ల తర్వాత పెరగాల్సిన బీసీ జనాభా 46 శాతానికి ఎలా తగ్గిందని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభా 4.10 కోట్లుగా ఉంటే సర్వే రిపోర్ట్ లో మాత్రం రాష్ట్ర జనాభా 3.54 కోట్లుగా చూపించారంటే రాష్ట్రంలో జనాభా తగ్గినట్లుగా బీసీ జనాభా శాతం తగ్గినట్లుగా చూపించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మైనార్టీ బీసీలతో కలిపి రాష్ట్రంలో బీసీజనాభా 62 శాతంగా ఉంటే సర్వేలో మాత్రం 56 శాతంగా చూపించటం బీసీలకు నష్టం చేయడమేనని సమగ్రంగా లేని కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తున్నామని పున:సమీక్ష చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు నూతనకంటి ఆనందం, ఎదునూరి రాజమౌళి, ఎంబీసీ నాయకులు పాలడుగుల సురేందర్, చిన్నాల యశ్వంత్‌యాదవ్, ఎర్రబొజ్జు రమేష్, దాడబోయిన శ్రీనివాస్, వినయ్ చారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో ఓఎస్‌డీ పోస్ట్‌ను తక్షణమే రద్దు చేయాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాకతీయ యూనివర్సిటీలో నూతనంగా సృష్టిస్తున్న ఓఎస్‌డి పోస్టును తక్షణమే రద్దు చేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కేయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిపాటు రిజిస్ట్రార్‌గా పనిచేసిన మల్లారెడ్డి పదవి ముగియగానే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్నికోరి ఓఎస్‌డీగా పోస్టు భర్తీచేయనున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల, మతాలకతీతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహించొద్దని కోరారు. ఏడాది పాటు విద్యార్థులను తీవ్రమైన అన్యాయానికి గురిచేసినవ్యక్తి మల్లారెడ్డికి పదవి కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. భూ కబ్జాలపేరిట లక్షల దోపిడీ చేసి మల్లారెడ్డిని ఓఎస్‌డీగా నియమిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోయూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, కృష్ణ, మహేష్, సాయి, సుదర్శన్, వేణు, హర్షవర్ధన్, రాజేష్, హరిలు పాల్గొన్నారు.

## పశుపతినాథ్‌స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



మండలంలోని వల్లభాపూర్ లోని పశుపతినాథ్ స్వామి దేవాలయంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పుణ్యాహవచనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ మహా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల ఆశీర్వాదాల నడుమ, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు గంజి భావనారుషి, కోడెం రమేశ్, అంబాల రఘుపతి, ఠాగూర్, తిరుపతి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్లింపుకు సహకరించాలి : ట్రాఫిక్ ఏసీపీ

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



అభివృద్ధి పనులలో భాగంగా హన్మకొండలోని అలంకార్ సెంటర్‌కి దగ్గర ములుగు క్రాస్ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చేదారిలో డ్రైనేజీ పైపులైన ఏర్పాటు చేస్తున్నందున వాహనాలను మళ్లించడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన రహదారిపై మురుగునీటికాలువ నిర్మిస్తున్నందున రెండువైపులా వచ్చే, వెళ్లే వాహనాలను ఒక వైపు నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 3వ తేదీనుండి లారీలు, ఆర్టీసీ బస్సులు, రెడీమిక్స్ వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర కమర్షియల్ వాహనాలను ములుగు క్రాస్ రోడ్డు నుండి వేయి స్తంభాలగుడి మీదుగా అనుమతించబడవని వాహనాలు అన్ని ములుగు రోడ్డు నుండి పెద్దమ్మగడ్డ నుండి కేయూజంక్షన్ వైపు ప్రయాణించాలని, అలాగే హనుమకొండ బస్టాండ్, నక్కలగుట్ట, కాజీపేట వైపు వెళ్ళవలసిన ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు తదితర వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. వేయి స్తంభాలు గుడి నుండి అలంకార్ సెంటర్ వరకు, అలంకార్ సెంటర్ నుండి బాలాంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్‌కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయవద్దని సూచించారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ దరఖాస్తు గడువు పొడగింపు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాకతీయ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులకు పేర్లను నమోదు చేసుకునే గడువును ఈనెల 15 వరకు పొడగిస్తున్నట్లు సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, గృహిణీలు, నిరుద్యోగులు ఇతరాలు ఉపయోగించు కోవాలి అని తెలిపారు.

## విద్యారంగ సమస్యలపై మండలిలో గళం వినిపిస్తా

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



ఆదరించండి... అవకాశం ఇవ్వండి శాసనమండ లిలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ధర్మ టీచర్ యూనిటీ వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గం టీచర్స్ ఎమ్మెల్యే అభ్యర్థి దామోరబాబురావు అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పోరాటంవలనే భారత రాజ్యాంగం ద్వారా మన బీసీ,ఎస్సీ,ఎస్టీ టీచర్ల అందరం కూడా చదువుకున్నామని ఆధిపత్య అగ్రకులాల వలన మనం చాలా వెనుకబడి ఉన్నాం ఓట్లు మనవే సీట్లు మనమే ఐదుశాతం కూడా లేని అగ్రవర్ణ కులాలు నేడు ఏ పదవిలోనైనా వారే శాసిస్తున్నారన్నారు. అగ్రవర్ణ కూటమికి చెందిన ఒకే సామాజిక వర్గానికి చెందిన ఆయా సంఘాల పేరు మీద ఎన్నికల్లో పోటీ చేస్తూ శాసిస్తున్నారని వారు తెలంగాణ విద్యా రంగానికి అన్నికోణాల నుండి అభివృద్ధి చేయాల్సింది పోయి భ్రష్టుపట్టిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లుయాదవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి దామర ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, కన్వీనర్ శ్యామ్, జయశంకర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

**నవతెలంగాణ-సుబేదారి**



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి ఆర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71దరఖాస్తులు అందజేశారని ఆ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, , డిఆర్డిఓ మేన శ్రీను, జెడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అనంతరం ఐదుగురు ట్రాన్స్‌జెండర్స్‌కు గుర్తింపు సర్టిఫికెట్‌లు అందించారు.ఈ కార్యక్రమంలో మహిళ, శిశు, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి జె.జయంతి, ఎఫ్ఆర్‌ఓ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

### టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకుల పిలుపు



**నవతెలంగాణ-సుబేదారి**

ఈనెల 27న జరిగే నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చావా రవి, వెంకట్‌లు, టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు చావా రవి, వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా 2019 నుంచి ఆరేళ్లుగా ఉపాధ్యాయ సమస్యలపై శాసనమండలిలో గళం ఎత్తుతూ అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. ప్రశ్నించే గొంతుకగా పదేండ్ల టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తించిన కూడా శాసనమండలిలో ఏనాడు కూడా బెదరకుండా అన్ని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న కాలంలోనే బదిలీలు ,పదోన్నతులు పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్, మోడల్ స్కూల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీలు, ఉద్యోగులకు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి 30 శాతం ఫిట్మెంట్ సాధనలో నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు.

టిపిటిఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల ఉపాధ్యాయ సమస్యలు ఎప్పటికప్పుడు శాసన మండలిలో ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని .వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయులకు పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నర్సిరెడ్డి ని టిపిటిఎఫ్ బలపరుస్తుందన్నారు. నర్సిరెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న కరువు భత్యాలను ప్రకటించాలని, పిఆర్‌సి కమిటీ నివేదికను వెంటనే తెప్పుకొని అమలు చేయాలన్నారు. రిటైరైన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ భత్యాలు రాకపోయేసరికి ఉపాధ్యాయులు ఆందోళనతో ఉన్నారన్నారు. పదవీవిరమణ వయసుపెంచకుండా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కేకే సోమశేఖర్ అధ్యక్షత వహించగా ప్రభుత్వ ప్రిన్సిపల్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు ఆసనాల శ్రీనివాస్, యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ కుమార్ లోడి, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వసూకుల శ్రీనివాస్, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తిని రామాంజనేయులు, గుడిశాలసత్యనారాయణ, టీఎస్‌యుటిఎఫ్ హనుమ కొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, పెండెం రాజు, తాటికాయల కుమార్, సి.సుజన్, ప్రసాదరావు, జిల్లా కార్యదర్శులు ఎం.ఎ.రావు జిల్లా కార్యదర్శి గుండు కర్ణాకర్, రమేష్, ఏ.మోజెస్, సదానందం, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం





**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని సీపీఐ(ఎం) పార్టీ హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగంలో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్లు, ఫసల్ భీమాకు రూ.3 వేల కోట్లు కోతపడిందన్నారు. విభజన చట్టం ప్రకారంరాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, వ్యవసాయరంగానికి ,ఉపాధిహామీ పథకానికి నిధులుపెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సతీష్,సమ్మక్క,గీత,మల్లయ్య,స్వామి,కుమారస్వామి పాల్గొన్నారు.

**ఎన్జీవోస్ కాలనీ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్ అని దానిని వ్యతిరేకిస్తూ సోమవారం దర్గాకాజీపేట్ గాంధీ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) దర్గా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్‌ప్రతులను దహనం చేశారు. అనంతరం సీపీఐ(ఎం)కాజీపేట మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్య క్షతన జరిగిన సమావేశంలో మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ దేశ అభివృద్ధికి, ప్రజల జీవితాలకు, శ్రామికుల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక, శ్రామిక ప్రజల కు పూర్తిగా వ్యతిరేకబడ్జెట్ అని, సామాజిక తరగతులకు అన్యాయం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని, ప్రజావ్యతిరేక బడ్జెట్ నిరసనగా అన్నివర్గాల ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగాఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లుతెలిపారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతఅని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసంచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ ప్రజావ్యతిరేక విధా నాలపై అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాబోవు కాలంలో అన్ని వర్గాల ప్రజల హక్కులకోసం కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉసిల్ల వెంకటస్వామి, యాదగిరి, బాబు, మొగిలి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు వృత్తి రక్షణ కల్పించాలి : టీఎంకేఎంకేఎస్

**నవతెలంగాణ-ధర్మసాగర్**



మత్స్యకారులకు వృత్తిరక్షణ కల్పించాలని, చెరువులు, కుంటలు కబ్జాలు కాలుష్యం నుండి కాపాడాలని ఈనెల 6న హనుమకొండ ప్రెస్ క్లబ్ మీటింగ్ హాల్లోలో జరిగే మత్స్యకారుల జిల్లా సదస్సు గోడ పత్రికను ఈ రోజు ధర్మసాగర్ లోని చేపల అడ్డ వద్ద, ఉనికిచర్ల, నారాయణగిరి, ముప్పారం, పెద్దపెండ్యాల ఇతర గ్రామాల్లో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లాఉపాధ్యక్షులు మాత సమ్మయ్య స్థానికమత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాటూరి సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేటికీ వందలాది మంది మత్స్యకారులు ప్రమాదంలో చనిపోయి, రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేషియో, ఇన్సూరెన్స్ అందక ఆ కు టుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్/ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి, సహజంగా మరణించిన మత్స్యకారులకు బీమా, చనిపోయిన వెంటనే అంతిమసంస్కారాలకురూ.1 లక్ష అందచేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల కాలుష్యం విషపదార్థాలు కలిసిన నీటిని చెరువులు కుంటల్లోకి వదలడం వల్ల అందులో ఉన్న మత్స్య సంపద చనిపోయి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాంటి వాటికి ఇన్సూరెన్స్ చేయాలని లేదా నష్ట పరిహారం కట్టించాలన్నారు. 50ఇండ్లు నిండిన మత్స్యకారులకు వద్ధాప్య పించన్లు ఇవ్వాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని సమ్మయ్య కోరారు.

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో ఫిబ్రవరి 6న ఉదయం 11 గంటలకు ప్రెస్‌క్లబ్ మీటింగ్‌హాల్లో జరుగు మత్స్య కారుల జిల్లా సదస్సుకు మండలం నుండి మత్స్యకారులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మత్స్యకార ప్రముఖ నాయకులు రమేష్, ప్రసాద్, పాక రమేష్, జీవులసారయ్య, పాక రవి, బైరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

**నవతెలంగాణ-శాయంపేట**







తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు చేసిన అన్యాయానికి కాంగ్రెస్ నాయకులకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగ అందరు కలిసిరావాలని తెలిపారు. తెలంగాణలో 8మంది బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడ తెలంగాణకు ఏంతీసుకురాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణకు నిధులు కేటాయించాలకు కేంద్ర ప్రమత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఐనవోలు :** తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణాకు కేటాయింపుల విషయంలో కేంద్రం చూపిన వివక్షణకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి తెలంగాణ ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం రా ష్ట్రంపై చిన్నచూపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తా :** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడం పట్ల కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో జిల్లా అశోక జంక్షన్‌లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు,ఈ వి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, రహీమున్నీసా బేగం, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు జక్కుల రవి,మామిండ్ల, లక్ష్మా రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నవతెలంగాణ-సుబేదారి**



పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని బీసీ సంక్షేమశాఖ అధికారి డిడి రాంరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లాలోని వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలతో రాష్ట్రంలో హనుమకొండ జిల్లాను ప్రథమస్థానంలో నిలుపాలని, దీని కోసం విద్యార్థులు, వసతి గృహధికారులు కష్టపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిడి జి. రాంరెడ్డి, ఆర్‌సీఓ రాజుకుమార్, ఆర్ఎం ప్రసాద్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శంకరయ్య, లక్ష్మణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చూడాలి : ఎస్ఈ

**నవతెలంగాణ-కమలాపూర్**



రాబోయే రోజుల్లో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మల్లేశం అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బీసీ కాలనీ, కాశింపల్లి కాలనీలను ఎంపీడీవో గుండె గుండె బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీకాలనీ, కాశింపల్లిలో వచ్చే వేసవిలో నీటిఎద్దడి, మంచినీటి సరఫరా లోపం ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యే వాటర్ ట్యాంకులను, పైపులైన్లను పరిశీలించారు. మండలంలోని ప్రతీ గ్రామంలో వేసవికాలంలో మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భనలో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్, ఏఈ లక్ష్మీపతి, జీఆర్ఐడి ఏఈ కిరణ్, ఎంపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

**నవతెతెలంగాణ-ఎల్కతుర్తి**



డీజే పెట్టలేదని ఆపరేటర్ గొంతుకోసిన సంఘటనతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పై సోమవారం కాజీపేట ఏసీపీ తిరుమల్ విచారణ చేశారు. మండలంలోని బావుపేట్ గ్రామంలో జనవరి 31న అదే గ్రామానికి చెందిన పున్నం సిద్ధు అలియాస్ అనిరుద్, తనకి ఇష్టమైన డీజేపాట పెట్టలేదని ఈరెల్లి మధుకర్ గొంతుకోశాడు. ఆ కేసు విషయంలో కాజీపేట ఏసీపీతిరుమల్, సీఐ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లు సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. నిందితునిపై ఎస్సీ, ఎస్టీ కేసుతోపాటు మర్డర్ కేసు నమోదు చేశామని అందులో భాగంగానే విచారణ చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## లైబ్రరీ సైన్స్‌తో విస్తృత ఉద్యోగ అవకాశాలు

- కేయూ రిజిస్ట్రార్ వీ.రామచంద్రం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



లైబ్రరీ సైన్స్ విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కాకతీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ వీ.రామచంద్రం అన్నారు. సోమవారం కేయు గ్రంథాలయ విభాగంలో విభాగాధిపతి డాక్టర్ బి.రాధికారాణి అధ్యక్షతన జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎంఎల్ఐఎస్సీ 2023-24 బ్యాచ్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఎం.భాగ్యలక్ష్మికి ఖమ్మం వెంపటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన రూ.10 వేల నగదు పురస్కారాన్ని అవార్డును రిజిస్ట్రార్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పుల్ల కిషోర్, వడ్డే రవిచంద్రరావు, రాజు, అనిల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయానికి ఎమ్మెల్యే భూమి పూజ

**నవతెలంగాణ-దామెర**



మండలంలోని పులుకుర్తిలో శ్రీబాలమానసా దేవి సహిత ధాత్రి మార్గసపతి దేవాలయానికి భూమి పూజపీఠాధివతిలక్ష్మీనారాయణ గురుభవానిఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వనిత అరుణ్ దంపతులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, దురిశెట్టి బిక్షపతి, పోలేపాక శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, రాసమల్ల కిరణ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎస్ఐ

**నవతెలంగాణ-ధర్మసాగర్**



క్రీడలల్లో గెలుపు ఓటమిలో స హజమని ఎస్ఐ నర్సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామీణ క్రీడామైదానంలో గుబ్బిపు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మసాగర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎస్ఐ హాజరై గ్రామీణ స్థాయి క్రీడా రనర్స్ స్టార్ 11 కెప్టెన్ వంశీ, విన్నెర్స్ శ్రీ చంద్రా లెవెన్ కెప్టెన్ గణేష్ వారి బృందాలకు నగదు బహుమతులను, ట్రోఫీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు యువకులకు మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యం కూడా మెరుగు పరుస్తుందని అన్నా రు. ఈ సందర్భంగా నిర్వాహకులుప్రసాద్ మా ట్లాడుతూ మరో మూ డునెలల తర్వాత మండల స్థాయి క్రికెట్ టోర్న మెంట్‌ను నిర్వహించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బొడ్డు లెనిన్, కాంగ్రెస్ పార్టీ నాయకు లు మహమ్మద్ యాసి న్, బొడ్డు ఈమాన్, మాజీ క్రీడాకారులు ఇసంప ల్లి రమేష్, నంగునూరివేణు, ఇస్మాయిల్, అని ల్, ధర్మసాగర్ మండల కబడ్డీ అసోసియేషన్ అ ధ్యక్షులు జాలిగాపు శ్రీని వాస్, ముజ్జు, చందులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఫిబ్రవరి 04, 2025

## గోరికొత్తపల్లి మండల అభివృద్ధి అధికారిగా రాంప్రసాద్



**నవతెలంగాణ-రేగొండ**

నూతనంగా ఏర్పడిన గోరుకొత్తపల్లి మండల అభివృద్ధి అధికారిగా రాంప్రసాద్‌రావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో రేగొండ మండల కేంద్రంలో ఎంపీఓగా పనిచేస్తున్న రాంప్రసాద్‌కు బాధ్యతలను అప్పగించారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తపల్లిగోరి మండలం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయ కార్యకలాపాలను కొనసాగించుటకు రాంప్రసాదరావుని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గోరుకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తాత్కాలికంగా కార్యాలయం ప్రారంభించారు. సోమవారం నుండి కొత్తపల్లిగోరి మండల కార్యకలాపాలు ఇక్కడి నుండి అధికారికంగా కొనసాగుతాయని రాంప్రసాద్ పేర్కొన్నారు.



## క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె జయరాంరెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

క్యాన్సర్ వ్యాధి పట్ల నిరంతరం అప్రమత్తతో ఉండాలని, మారుతున్న జీవన శైలి, అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతున్నాయని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం వల్ల, పొగాకు సిగరెట్లు తాగడం వల్ల కాన్సర్ వస్తుందని అన్నారు. కొన్ని క్యాన్సర్లలో లక్షణాలను కూడా గుర్తించడం వీలుకాదని తెలిపారు. రోజు వ్యాయామం,ఆటలు వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి ప్రియాంక, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రోహిణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బొండ్రాయి ప్రతిష్టాపనకు భూమి పూజ

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి మాధవరావు పల్లి కాలనీలో గ్రామ దేవతలు భూలక్ష్మి, మహాలక్ష్మి, బొండ్రాయి ఏర్పాటు చేసేందుకు భూమిపూజ సోమవారం కాలనీవాసుల సమక్షంలో గ్రామ పురోహితులు సాయికుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు వెంకటాచార్యులు, యుగంధర చార్యులు గణపతి పూజ, విశ్వక్సేన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవతల ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షులు తుమ్మేటి ప్రభాకర్‌రెడ్డి, కమిటీ అధ్యక్షులు దుగ్యాల లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడు తేలు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి చిత్తారి అశోక్, కోశాధికారి చెవి రాజు, జిట్ట బోయిన సదయ్య, వరికోల్ కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో దుక్కెటెద్దు మృత్యువాత

**నవతెలంగాణ-గణపురం**

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... అప్పయ్యపల్లిలోని ఇనుగాల రవికి చెందిన దుక్కిటెద్దు మేత కోసం వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాతపడింది. దాని విలువ రూ.60వేలు ఉంటుందని బాధితుడు బోరుమన్నాడు. కాగా, బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రావు కోరారు.




## 'ఎంజీఎం'లో వసంత పంచమి వేడుకలు

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సరస్వతి దేవి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూజలు చేశారు. కొత్తగా ప్రవేశం పొందిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజు పూజలు చేసి ప్రతి విద్యార్థికి నోట్ బుక్, పెన్, పెన్సిల్ అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో అక్షరాభ్యాసం

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలకు తీసుకొచ్చి అక్షరాభ్యాసం చేయించారు. పూజారి వేణుగోపాలాచార్యులు సరస్వతిదేవి పూజలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ వసంత పంచమి కార్యక్రమం వల్ల పిల్లల్లో సంస్కృతిని పెంపొందించొచ్చన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శివశంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని కార్యదర్శి తనిఖీ

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



మండలంలోని నాచారం గ్రామపరిదిలో అంగన్‌వాడీ సెంటర్-2ను పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల రోజువారి హాజరు రిజిస్టర్ తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోషకాహారాలు సకాలంలో అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- విభజన హామీలను విస్మరించిన కేంద్రం
- తెలంగాణకు కేంద్రం ఇచ్చింది గుండు సున్నా..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**నవతెలంగాణ-భూపాలపల్లి**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా సోమవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. భూపాలపల్లిలో జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా అన్నారు. విభజన హామీలను బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీలను విస్మరించారని అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటాయించినట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుండి 8మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చా రని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధి కార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు డు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు బుర్ర కొమరయ్య, సాంబమూర్తి, అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కాంగ్రెస్ నాయకులు తోట రంజిత్ మహేందర్ బీర్తి ప ద్మి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



**నవతెలంగాణ - ములుగు**

జిల్లాలోని యువతకు ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాస్క్ రీజినల్ సెంటర్‌లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎం దివాకర అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారని అన్నారు. టెక్నికల్ శిక్షణతోపాటు ఐబీపీఎస్ నోటిఫికేషన్స్, రూరల్ బ్యాంక్స్, కో-కోపెరేటివ్ బ్యాంక్స్ నోటిఫికేషన్స్‌కి సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. పూర్తి వివరాలకు 9618449360లో సంప్రదించాలని కోరారు. శిక్షణా తరగతులకు హాజరైన వారికి టాస్క్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు టాస్క్ రీజినల్ సెంటర్ హెడ్ నవీన్ రెడ్డి తెలిపారు .ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని జాబ్స్ తెచ్చుకొని ఉన్నతస్థాయిలో ఉండాలని క్లస్టర్ మేనేజర్ సుధీర్ తెలిపారు.

## నాగిరెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి




**నవతెలంగాణ-గోవిందరావుపేట**

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు సామ నాగిరెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పార్టీ సీనియర్ నాయకుడు సామ నాగిరెడ్డి సంతాప సభ పస్రా గ్రామంలోని స్వగృహం నందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డి చిత్రపటానికి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డి ఆకస్మిక మరణం పార్టీ శ్రేణులను కలిచివేసిందని అన్నారు. 40 సంవత్సరాలుగా నాగిరెడ్డికి పార్టీతో అనుబంధం ఉందని, అనేక పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. పస్రా గ్రామ ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్ర మరవలేనిదని, రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు అంబాల పోశాలు, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, కె సదానందం, కృష్ణారావు, మంచాల కవిత, రాజేశ్వరి, సూర్యనారాయణ, ఎం ఉపేంద్ర చారి, పి రాజు , జి ఐలయ్య, ఎం సాంబయ్య, ఎస్ సువర్ణ, కే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల దాడులు

- 8కేసుల్లో ఎనిమిదిమందిపై కేసు
- 46 లీటర్ల నాటుసారాయి, 150 కేజీల పంచదార, 4 కేజీల యీస్టు స్వాధీనం



**నవతెలంగాణ - ములుగు**

నాలుగు ఎక్సైజ్ టీమ్‌లు సివిల్ పోలీస్‌లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు, వెంకటాపూర్ మండలలో ఏడు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, జాకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటాపూర్ మండలంలోని ఇంచెన్చెర్వుపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు నిర్వహించారు. 46 లీటర్ల నాటుసారా, 150 కేజీల పంచదార, 4 కేజీల యీస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. పట్టుకున్న సామాగ్రి విలువ రూ.5 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్టిఎఫ్ బిటీమ్ లీడర్ ప్రదీప్‌రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ బృందం, డీటీఎఫ్ భూపాలపల్లి రాజసమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీఎస్ ఫోర్స్‌మెంట్ సీఐ రజిత బృందం, వెంకటాపూర్ పోలిస్‌స్టేషన్ ఎస్సై బృందం నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలా సన్‌రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**నవతెలంగాణ-భూపాలపల్లి**

పోలీసు ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడితో కూడుకుం దని దానిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీస్ వార్షిక క్రీడలు నిర్వహించడంతో పాటు, జిల్లా పోలిసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా లోని వివిధ శాఖలకు, యువతకు క్రికెట్ పోటీలు జిల్లా అటవీశాఖ అధికారి ఎం నవీన్‌రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, సింగరేణి ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డితో పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మైదానంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రత్నం ఆధ్వర్యంలో 4 బృందాలు పరేడ్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. శాం తి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి, జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు, పోలిస్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... క్రీడల ద్వారా ఐకమత్యం, టీమ్స్ స్పిరిట్, క్రమశిక్షణ అలవడు తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో ఆడాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా క్రీడల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. మరో మూడు రోజులు క్రీడలు కొనసాగుతాయన్నారు. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ పోలిసుశాఖ క్రీడలు నిర్వహించడం పట్ల సంతోషమని అన్నారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, క్రీడలను ఎస్పీ,జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ కలెక్టర్, సింగరేణి జీఎం అదనపు ఎస్పీలు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, చిట్యాల, మాహదేవ్‌పూర్ సీఐలు నరేష్‌కుమార్, మల్లేష్ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధి ఇన్‌స్పెక్టర్లు ఎస్సైలు, వివిధ శాఖల క్రీడాకారులు పాల్గొన్నారు.




## కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం

### డీపీఎంఓ సంజీవరావు

**నవతెలంగాణ-తాడ్వాయి**

కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దామని, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్(డీపీఎంఓ) నీరటి సంజీవరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారి చిరంజీవి ఆధ్వర్యంలో విద్యార్థినీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థినిలకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చేతి, కాళ్ళవేళ్ళు వంకర్లు తిరగడం వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి సమీపంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ చేస్తారని అన్నారు. కుష్టు వ్యాధి పై అవగాహన పెంచుకోవాలని వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయాలన్నారు. వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇర్ప పుష్పనీలా, ఏఎన్ఎం మంగమ్మ, హెచ్ఏ జయరాం, ఆశా పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

**నవతెలంగాణ - ములుగు**



పొగాకు, గుట్కాలు, సిగరెట్లు, గంజాయి తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుం దని, వీటికి దూరంగా ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్యాన్సర్స్ డే సందర్భంగా ములుగు మండలం రాయిని గూడెం పీహెచ్‌సీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ... పొగాకు, గుట్కాలు, సిగరెట్లు, గంజాయి తీసుకోవడం వల్ల క్యా న్సర్ వస్తుందని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వ్యాధి నుండి బయట పడవచ్చని అన్నారు. ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి ప్రసాద్, వి సత్యకుమారి, సీహెచ్ అన్నపూర్ణ, వి సుజాత, టి నిర్మల మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బృందం పర్యటన

**నవతెలంగాణ-మంగపేట**



మండల కేంద్రంలోని మంగపేట పీహెచ్‌సీని, చెరుపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కేంద్ర బృందం డాక్టర్ మురుగేషన్, డాక్టర్ సెంథిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, మందులు, కల్పిస్తున్న వసతులపై, గర్భిణులు, బాలింతలు వారికి అందే సేవల గురించి మంగపేట పీహెచ్‌సీ డాక్టర్ ఎస్ అఖిలను, చెరుపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ తరుణ్, డాక్టర్ మనోజ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. తాము చేసిన అధ్యాయాన్ని కేంద్రానికి సమ ర్పిస్తామని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డీపీఓ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

**నవతెలంగాణ - ములుగు**



కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపించిందని, బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపిందని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిప డ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.26వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని అన్నారు. బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిం దని విమర్శించారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలను పంపినా బుట్టదాఖలు చేశారన్నారు. కేంద్రప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్ రాష్ట్ర,జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## టేకుమట్ల మండల పద్మశాలీ యూత్ కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-టేకుమట్ల**

టేకుమట్ల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో సంఘం టేకుమట్ల మండల యూత్ కమి టీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నాగుల నరేందర్, ఉపాధ్యక్షులు గా దూడం రవి, కొలిపాక ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మాటేటి రమేష్, కోశాధికారి గా అడిచర్ల తిరుపతి. కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షులు ఏలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు హాజరయ్యారు కార్యక్ర మంలో సంఘం శ్రావణ్, మండల అధ్యక్షులు దూడం రాజు, ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్, వివిధ గ్రామాల్లోని పద్మశాలి మండల నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వ్యవసాయ రంగం నిర్లక్ష్యం

- బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలం
- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్



నవతెలంగాణ-జనగామ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చం దునాయక్ విమర్శించారు. కేంద్రబడ్జెట్‌ను నిరసిస్తూ తెలంగాణ రైతు సం ఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ సెంటర్లో కేంద్ర ప్రభు త్వం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.అనంతరం పట్టణ కార్యదర్శి మంగ భీర య్యా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటన చేస్తున్నారే తప్ప ఆచరణలో శూన్యమన్నారు. వ్యవసాయా నికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ బడ్జెట్లో తేలిపోయింది అన్నారు. ఎరువుల సబ్సిడీలో కూడా 11వేల కోట్లు తగ్గించారని ఆరోపించారు. దేశా నికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం విషయంలో బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు.బడ్జెట్లో 25శాతం వడ్డీ చెల్లింపుకే సరిపోతుందని ఆరోపించారు.

సన్న చిన్న మధ్యతరగతి రైతులకు ఉపయోగపడే విధంగా యాంత్రికరణలో సబ్సిడీలు అందించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటా యించి వ్యవసాయం రంగాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీరా సురేష్ నాయక్, కళ్యాణం లిం గం, దరావత్ మహేందర్ కర్రే రాములు, కర్రె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పగూడెంలో అగ్నిప్రమాదం

**మూడు ఇండ్లు దగ్ధం - భారీగా ఆస్తి నష్టం**

**బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం)**

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు తోడెంగల మల్లయ్య, క్రిష్ణ మూర్తి, ఐలయ్య అనే అన్నదమ్ముల ఇండ్లు దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. క్రిష్ణమూర్తి ఇంట్లోనిగ్యాస్ సిలిండర్ పేలి, ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. పొగ వెలువ డుతుండటంతో చుట్టుపక్కల వారు గమనించి వచ్చి చూడగా అనుకుని ఉన్న మరో ఇంట్లో వారి తల్లి ఉండగా స్థానికులు వృద్ధురాలిని హుటాహుటిన బయటికి తీసుకొచ్చారు. మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన మంటలు ఎగిసిపడుతుండటంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా, స్పందించిన అధికారులు వచ్చి మంటలు ఆర్పేశారు. అప్పటికే ఇండ్లలో ఉన్న వస్తువులు, బియ్యం సంచులు, డబ్బులు, ఇతర సామగ్రి పూర్తిగా మంటల్లో బూడిదయ్యాయి. బాధితుల వివరాల మేరకు క్రిష్ణమూర్తి తన కూతురి పెళ్లి కోసమని 20లక్షలు, మల్లయ్య తన కొడుకు వివాహ నిమిత్తం డబ్బులు, 20బస్తాల బియ్యం, సామాగ్రి, ఐలయ్య జీవనోపాధి అయిన టెంట్ హౌజ్ సామను పూర్తిగా మంటల్లో కాలిపోయాయని రోదిస్తూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రూ.70లక్షలు పైగా నష్టం జరిగిందని వాపోయారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు ఆర్థిక సాయం అందించారు.

అలాగే సీపీఐ(ఎం)నాయకులు మునిగెల రమేష్, కోడెపాక యాకయ్య మాట్లాడుతూ ప్రమాదానికి గురైన బాధితులను ప్రభుత్వం అండగా నిలవాలని, ఈ ఘటనతో ముగ్గురు అన్నదమ్ముల కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి నష్టపోయిన బాధిత కుటుంబాలకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి మారపాక రవి, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మైబు పాషా, యాకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా గొడిశాల రవీందర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా గొడిశాల రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీకి, మున్సిపాలిటీకి ఎంతో తేడా ఉంటుందన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, నీరు, వీధిదీపాల సౌకర్యాలకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు ఎమ్మెల్యే కడియం కృషి ఎనలేనిదన్నారు. అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఆలింకో, హైదరాబాద్ వారి సహకారంతో సహాయ ఉపకారణముల ఎంపిక శిబిరం ఈనెల 4 నుండి 6 వరకు సహాయ ఉపకారణముల కొరకు ఎంపిక శిబిరంను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ సోమవారం తెలిపారు. దివ్యాంగుల, వయోవద్ధులు వినియోగించుకోవాలని కోరారు. 4న రైతు వేదిక, స్టేషన్ ఘనపూర్ లో స్టేషన్ ఘనపూర్, జఫర్గఢ్, చిల్పూర్, రఘునాథ్ పల్లి మండలాలు దివ్యంగులు, వయోవద్ధులు మాత్రమే అర్హులు, 5న రైతు వేదిక, ముత్తారం గ్రామం పాలకుర్తి మండలంలో నందు పాలకుర్తి, దేవరుప్పుల, కొండకండ్ల మండలాల దివ్యంగులు, వయో వృద్ధులు మాత్రమే అర్హులు, 6న రూమ్ నెంబర్ 6, కలెక్టరేట్‌లో జనగాం రూరల్, జనగామ మున్సిపాలిటీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యంగులు, వయోవృద్ధులు మాత్రమే అర్హులు ఈ ఎంపిక మరియు నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫొటోలతో శిబిరానికి హాజరుకావాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పెంబర్తి గ్రామానికి చెందిన దేవరబోయిన సత్తయ్య ఇటీవల కాలంలో మరణించడంతో ఆ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు సిద్ధులు, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులుగౌడ్, రేపాలా కోటేశ్వరరావు, ఎంబరి హన్మంతరావు, ఆత్మకూరి స్వామి, దేవరబోయిన బాలరాజు, అంబాల సంపత్, గొలుసుల దుర్గాచలం,ఎంటుక అంజనేయులు, ఆత్మకూరి బాల నరసయ్య, బుర్రి మహేందర్, మానెగాల్ల అబ్బులు, దేవరబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొని 16 వేల ఆర్థిక సహాయం అందించారు.

## ఎస్సీ వర్గీకరణపై కడియం వైఖరేంటి..?



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉమ్మడి రాష్ట్రంలో అనేక శాఖల్లో మంత్రి పదవి అనుభవించిన కడియం వర్గీకరణకు అనుకూలమా.. వ్యతిరేకమా..? తన వైఖరి ఏంటో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు చెందాల్సిన ఎమ్మెల్యే పదవిని అనుభవిస్తున్నది కడియం శ్రీహరని ఆరోపించారు. వర్గీకరణకు కడియం శ్రీహరి పెద్దన్నగా ఉండాలని సూచించారు. రిజర్వేషన్ వాడుకోవడం కాదు.. కుల అస్తిత్వాన్ని కాపాడాలని అన్నారు. అగ్ర తాంబూలం అందుకున్న కడియం నాలుగు శాఖల్లో అవిభక్త రాష్ట్రంలో మంత్రిపదవి అనుభవించినాడని అన్నారు.కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా, సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ చేయాలని అన్నారు. తెలంగాణలో అవసరమైతే ఆర్డినెన్సు తెచ్చి, వర్గీకరణ చేస్తామని చెప్పి, ఆరు నెలలు గడుస్తుందని, ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మారపాక రవి, సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, గణేష్, సురేష్ కుమార్, ఏసు బాబు, భాగ్యలక్ష్మి, గుర్రం శంకర్, మాతంగి దేవయ్య, శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రసాద్, మల్లేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్రీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 5న (బుధవారం) ఉదయం 10 గంటలకు జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏరువాక కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. అనిల్ కుమార్, రైతు మహేందర్ రెడ్డి సంయుక్తంగా కలిసి ఈ కిసాన్ మేళా, వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కిసాన్ మేళాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లను, విత్తనాలను, ఎరువులను, పురుగు మందులను, నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని ప్రదర్శన రూపంలో ఏర్పాటు చేస్తున్నామని, ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని రైతులు రానున్నారని, ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యవసాయ శాఖ, ఉద్యాన, మత్స్య శాఖ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొంటారని, అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు - రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతో రైతుల సందేహాలను, సమస్యలను ప్రధాన శాస్త్రవేత్తలు నివత్తి చేయనున్నట్లు వెల్లడించారు. పంటల వారీగా వరి, మొక్కజొన్న, అపరాలు (పప్పు దినుసులు), పత్తి, మొదలగు పంటల్లో అధిక దిగుబడిని సాధించేందుకు పాటించాల్సిన మెలకువలను ప్రధాన శాస్త్రవేత్తలు తెలియజేస్తారని వివరించారు.

ఈ కార్యక్రమంలో రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే మరిన్ని వివరాలకు 9989623815 ఈ నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏరువాక కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డా. బి. అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ పర్యవేక్షణలో వారి సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి, సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు





**కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన**

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌తో రాష్ట్రానికి కలగిన ప్రయోజనం ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాప్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతున్నప్పటికీ అదే నిష్పత్తిలో బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు జరగలేదని ఆరోపించారు. రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కనీసం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ నిధుల కేటాయింపులు తెలంగాణ అన్యాయానికి గురైందన్నారు. బిజెపి పాలకులు తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేనంతగా తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలు గెలుపొందారని, ఇక్కడ గెలిచిన ఎంపీలు బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఏ రకంగా అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందన్నారు. బిజెపి నాయకులు, ఎంపీలు, కేంద్ర మంత్రులు రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని పాతర వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలకు భారీ నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వ పాలకులకు తెలంగాణ రాష్ట్రం కనీసం కనిపించకపోవడం ఆందోళన కలిగించే అంశం అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలోనే తెలంగాణ రాష్ట్రం కూడా ఏర్పడిందని, ఆ రాష్ట్రానికి కేటాయించిన నిధులు తెలంగాణ రాష్ట్రానికి కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వంగాలకళ్యాణి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, నాయకులు డాక్టర్ రాజమౌళి, మేడే శ్రీనివాస్, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం గౌడ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంవత్సరంలో ఆరు నెలలకోసారి రెండుసార్లు ఈ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10న చేపట్టే ఈ కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రను అందిస్తామని, ఈ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయపడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, వసతి గహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా ఫిబ్రవరి 10న అన్ని మండలాల్లోని పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారిని, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నెల 10న చేపట్టే కార్యక్రమంలో ఎవరైనా ఈ మాత్రలు వేసుకోని వారు ఉంటే 17వ తేదిన మాప్ అప్ రోజుగా నిర్వహించి, ఈ నులి పురుగుల నిర్మూలన మాత్రలను అందజేస్తామని తెలిపారు. అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, పీఓ సీహెచ్ఐ స్వర్ణకుమారి, పీఓ ఎన్టీఈపీ భాస్కర్, డా. శ్యాం కుమార్, ఆర్బీఎస్కే నోడల్ అధికారి శ్రీవాణి, సీహెచ్ఓ జైపాల్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ స్పందించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కోరారు.జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు సోమవారం 11వ రోజు సుంచు విజేందర్ ప్రారంభించారు. ఈ దీక్షలో బిట్ల లక్ష్మి,శ్యామల, రాజేంద్రప్రసాద్, బొల్లం దయాసాగర్, బిరు లావణ్య, శ్యామల, శిరీష, తాళ్లపల్లి పోషల్ల, నల్ల కవిత, గాలి లక్ష్మి, బొల్లం సారమ్మ, మచ్చ యాదలక్ష్మి విజయ, మరియమ్మ తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా చుంచు విజయేందర్ మాట్లాడుతూ ఆఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలను ఉధృతం చేస్తామని తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజలపక్షాన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీల, గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారులు, రాజకీయపార్టీల దృష్టికి తీసుకువెళ్ళామని చెప్పారు. ఈ రిలే నిరాహార దీక్షలతో ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల సుగుణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ సూచనల ప్రకారం, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను విడుదలైంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ముఖ్యమైన తేదీలను ఖరారు చేసింది.నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10, 11న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థిత్వ ఉపసం హరణకు 13వ తేదీగా నిర్ణయించారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్రం వివక్ష

నవతెలంగాణ-పాలకుర్తి

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకుండా వివక్షతను చూపుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. ఏఐసీసీ, పిసిసి పిలుపులో భాగంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, నాయకులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, రాజేష్‌నాయక్, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, బానోతు కిషన్ నాయక్, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, పెనుగొండ రమేష్, చిలువేరు సంపత్, గోనె మహేందర్‌రెడ్డిలతో పాటు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా సైతం సానుకూలంగా స్పందించినట్లు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్,చెల్లోజు నవీన్ చారి, అఫ్రోజ్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-పాలకుర్తి

ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కేక్ కట్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, జలగం కుమార్ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి గజమాలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో సీసీ కెమెరాలఏర్పాటుకు కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఈరెంటి సాయికృష్ణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు నలమాస రమేష్‌గౌడ్‌లు చెక్కురూపంలో రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయకులు ఎమ్మెల్యేకు గిరిజన వేషధారణ దుస్తులను పుట్టిన రోజు కానుకగా అందజేశారు. జన్మదినవేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇన్చార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ప్రజల ఆధార అభిమానాలను మరువలేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, గోనె మహేందర్ రెడ్డి, వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, లోనే శ్రీనివాస్, కసిరబోయిన కష్ణమూర్తి, ఏలూరి యాకయ్య, చిలువేరు సంపత్, చిలువేరు బాలరాజ్, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగయ్య గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**కొడకండ్ల :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ అనేక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తో పాటు మండల పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాలఘనపురం :** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి తెలియచేయడం జరిగింది.

**దేవరుప్పుల :** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదినాన్ని పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సీతారాంపురం అనాథ, వృద్ధఆశ్రమంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని బిరాజారామమోహన్‌రెడ్డి దంపతులు హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, నాయకులు ఉప్పుల సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ మండల నాయకులు భువనగిరి యాకస్వామి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సి,ఎస్టీ,బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్ నాయక్,కాడబోయిన గణేష్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం ఫిబ్రవరి 04, 2025 www.navatelangana.com




## మంత్రి పొంగులేటి ప్రకటనతో.. ప్రజల్లోకి ఆశావహులు..

### బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారిగా లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయాపంచాయతీలు, వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏసమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..**

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈసర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ప్రజల్లోకి ఆశావాహులు..**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజా మాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేనని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్‌శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

## కార్మికులకు అండగా సీఐటీయూ

● బీసీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ



కార్మికుల హక్కుల కోసం నిలబడుతూ పోరాటాలు చేస్తున్న సంఘం బీసీ డబ్ల్యూఎఫ్-సీఐటీయూ అని ఆసంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. మండలంలోని వీరారం గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం కొమ్ము శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం పనిచేస్తున్నామని, గుర్తింపులేని కొన్ని సంఘాలు కార్మికులను మోసం చేసే విధంగా ప్రకటనలు చేయడం సరైంది కాదన్నారు. 320 రిజిస్ట్రేషన్ నెంబర్ గల సీఐటీయూ సంఘం అఖిలభారత స్థాయిలో కార్మిక హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఒకరిద్దరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం భవన నిర్మాణ కార్మికులను వాడుకుంటూ సీఐటీయూ అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు గ్రహించి కార్మికుల కోసం నిరంతరం పనిచేసే వారిని గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. (కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మిక శాఖకు మొండిచేయి చూపిందని దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.

**వీరారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక..**

బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్స్ (సీఐటీయూ) అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంట భద్రయ్య, కార్యదర్శిగా కొప్పుల లచ్చయ్య, కోశాధికారిగా కొమ్ము శ్రీరాములను ఎన్నుకున్నారు మరో 20మందితో కమిటీలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుంకరి వెంకన్న, ఎస్.పున్నయ్య, బల్లెం వెంకన్న, జి.రవి, జి.వీరన్న, ఎస్.రమేష్, వెంకన్న, జి.సోమన్న, కుమార్ తదితరులు ఉన్నారు.

## తాగునీటి వసతి కల్పించండి

● 14వ వార్డులో మూడు నెలలుగా రాని భగీరథ నీళ్లు

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు మున్సిపల్ పరిధిలో నిత్యం ఏదో ఒక వార్డులో తాగునీటి సమస్య వెలుగు చూస్తుంది. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గత మూడు నెలలుగా, ఏడవ వార్డులో ఆరు నెలలుగా మిషన్ భగీరథ తాగునీరు రావడంలేదని సోమవారం పలువురు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో పైపులు మార్చాలని నిర్ణయించినప్పటికీ నేటికీ పైపులు మార్చకపోవడం వలన, పాత పైపుల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు నిండడంతో తాగునీరు సరఫరా కావడం లేదని వారు తెలిపారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని వారు కోరారు. మున్సిపల్ సిబ్బందికి పలుమార్లు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదన్నారు.. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరావు, తాటికొండ సదాశివరావు, లక్ష్మయ్య, శ్రీను, మహేష్, కె. శ్రీనివాస్, వెంకన్న, హదార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సిబ్బందికి ఘన సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్:

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 2024 డీఎస్సీలో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు"జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బందిని సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రంథాలయంలో సరైన సిబ్బంది లేకున్నా కూడా ఉన్నటువంటి సిబ్బంది పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు, లేకుండా అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించి, అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచి పాఠకుల ప్రిపరేషన్ కోసం గ్రంథాలయ పని వేళలు కాకుండా ఎగ్‌స్ట్రా టైం కూడా పనిచేసి గ్రంథాలయ పాఠకుల కోసం వృత్తి నిబద్ధతతో అమూల్యమైన సేవలందించినందుకు గ్రంథాలయ సిబ్బందిని సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, జి.విజయేందర్, సీహెచ్.రవి, రుద్రారపు వీరేందర్, బి.భూలక్ష్మి, 2024లో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించిన డీఎస్సీ అభ్యర్థులు జరుపుల వినోద్, బండారి నరేష్ నరసింహ, నవీన్‌రెడ్డి, హేమానాయక్, గోపాల్, ఐలి వీరేందర్, పాఠకులు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇటీవల సంగారెడ్డి పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ 4వ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ మొదటిసారి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఉమ్మడి నల్లగొండ-వరంగల్- ఖమ్మం జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి ఖమ్మం సీపీఐ(ఎం) కార్యాలయానికి వచ్చిన సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి సీపీఐ(ఎం) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిర్వహణ లోపంతో.. మూలనబడ్డ మోడల్ మార్కెట్..!



● 2022లో అంగడి ఆవరణలో రూ.3.02 కోట్లతో నిర్మాణం

● డిపాజిట్ పేరుతో రూ.16 లక్షల వసూళ్లు..?

నవతెలంగాణ-మరిపెడ

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అసెంబ్లీ ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రారంభించిన మోడల్ మార్కెట్ మూడు నెలల ముచ్చటగానే ముగిసింది. గత రెండు సంవత్సరాల నుండి మార్కెట్ షటర్లు తెరవక పోవడంతో పట్టణ ప్రజలు మున్సిపాలిటీ అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం పరిధిలో 2022 సంవత్సరంలో రూ:3.02 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట తర్వాత మరిపెడ మోడల్ మార్కెట్ ఉంటుందని, హంగులు, ఆర్భాటాలతో ప్రారంభించారు. మార్కెట్‌ను ప్రారంభించిన కొన్ని నెలలకే కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు మార్కెట్ సాగక ముప్పుతిప్పలు పడుతున్నారు. అంతేగాక ఈమార్కెట్ ప్రారంభం కంటే ముందే ఒక్కొక్క కూరగాయల వ్యాపారి దగ్గర సుమారు రూ.50 వేల చొప్పున 32 దుకాణాల నుండి రూ.16 లక్షలు డిపాజిట్ కింద ఆనాటి మున్సిపల్ శాఖాధికారులు వసూలు చేసినట్లు తెలిసింది. అంతేగాక ప్రతినెలా రూ.1500 మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకుంటున్న వారు కిరాయి చెల్లించాలని ఒత్తిడి చేశారు. డబ్బుల మీద ఉన్న శ్రద్ధ మార్కెట్ నిర్వహణలో లేదని పలువురు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో వారి నిర్వహణ లోపంతో మార్కెట్ నడవకుండా గత రెండు సంవత్సరాలుగా వధాగా పడి ఉండడంతో కూరగాయల వ్యాపారులు అధికారులపై మండిపడుతున్నారు. కూరగాయలు మోడల్ మార్కెట్‌లో అమ్ముకోవడంతో గ్రామాలలో కూరగాయలు తీసుకొస్తున్న రైతులతో కూరగాయల వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మొక్కుబడిగా వారిని జరుపుతారని ఆరోపిస్తున్నారు. రోడ్లపైకి వచ్చి అమ్ముకోవడంతో మార్కెట్ లోపలికి వచ్చేవారు లేక కూరగాయల బేరాలు జరగక నష్టపోతున్నామని పలువురు కూరగాయల వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అటు రైతులకు కూరగాయల వ్యాపారస్తులకు మధ్య పలుదఫాలుగా ఘర్షణలు జరిగి పోలీస్ స్టేషన్ స్థాయికి వెళ్లిన పరిస్థితులు ఉన్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది తాత్కాలికంగా కూరగాయల రైతులను గంపలు, కాంటాలు గుంజుకున్న మరుసటి రోజు మళ్లీ ఏదో విధంగానే రోడ్లపైనే అమ్ముకోవడం జరుగుతుందని, దీంతో మేయిన్ రోడ్డు నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక చివర బీలో ఉన్న మోడల్ మార్కెట్‌కు వినియోగదారులు ప్రజలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

### మార్కెట్ లోపలనే అమ్ముకునే విధంగా చర్యలు తీసుకుంటాం



మరిపెడ పురపాలక సంఘం పరిధిలో పర్మిషన్ తీసుకున్న 32 మంది కూరగాయల వ్యాపారస్తులకు నష్టం జరగకుండా మార్కెట్ లోపల వ్యాపారాలు కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్లపైకి రావద్దన్నారు.వివిధ గ్రామాల నుండి తీసుకొచ్చి రోడ్లపై అమ్ముతున్న లోకల్ రైతులు కూడా మార్కెట్ ఆవరణంలో అమ్ముకోవాలని రోడ్డు మీద ఎవరు కూడా అమ్ముకోకూడదని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. లేనిఎడల మున్సిపాలిటీ సెక్షన్ల ప్రకారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

కె..సరేష్, మున్సిపల్ కమిషనర్

### రైతులు రోడ్లపై అమ్మకుండా చూడాలి...



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మోడల్ కూరగాయల మార్కెట్ లోకి కొనుగోలుదారులను లోపటికి రాకుండా రైతులు రోడ్లపై అమ్ముకోవడం వల్ల మార్కెట్‌లో ఉన్న మా దగ్గరికి ఎవరు రావడంలేదని వారిని రోడ్లపై రాకుండా చూస్తే మార్కెట్‌లోనే మేము కూడా కూరగాయలు అమ్ముకుంటామని పలువురు కూరగాయల వ్యాపా రులు తెలిపారు. నెలకు రూ.1500 మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని, అంతేగాక తైబజార్ పేరుతో రోజు రూ.30 రుసుం వసూలు చేస్తున్నారని వివరించారు. మున్సిపాలిటీ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే మార్కెట్ వ్యాపారస్తులకు నష్టం జరుగుతుందని తెలిపారు.

సైదా, కూరగాయల వ్యాపారి మరిపెడ (బంగ్లా)

### కనీస సౌకర్యాలు కల్పించాలి.



మరిపెడ మున్సిపల్ పరిధిలో అంగడి అవరణంలో నిర్మించిన మోడల్ మార్కెట్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూరగాయ వ్యాపారస్తులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడ వాటర్ సౌకర్యం లేక మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి పని చేయడం లేదన్నారు. రూ.లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన మార్కెట్ కు కనీసం నీటి వసతి కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నెలకాగానే కూరగాయల వ్యాపారుల దగ్గర ముక్కు పిండి కిరాయి వసూలు చేస్తారని, సౌకర్యలు కల్పించడంలో అధికారులు విఫలమైనట్లు వారు తెలిపారు.

వెంకన్న, కూరగాయల వ్యాపారి

# ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినిల అవస్థలు..!

● ప్రయోగశాల లేక సాగని ప్రాక్టికల్స్

● మూడు రోజులకొకసారి స్నానాలు అపరిశుభ్రంగా గదులు.. వాష్ రూంలు

● అరకొర వసతులు.. అనేక సమస్యలు..

● మహిళా వార్డెన్ లేక ఇబ్బందులు..

● ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విన్నవించినా ప్రయోజనం శూన్యం



నవతెలంగాణ-మహబూబాబాద్

భవిష్యత్తు మీద ఎంతో ఆశతో ఉన్నత చదువులు చదవాలని ఊరు గాని ఊరు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలు ఎంతో అవస్థ పడుతున్నారు మహబూబాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో అర కొర వసతులు అనేక సమస్యలతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో గదులు లేక అపరిశుభ్రంగా ఉన్న గదులు వాష్‌రూంలలో దుర్గంధం భరించలేక తాగడానికి, స్నానాలకు నీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రభుత్వం మంజూరు చేసింది. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఐటీడీఏ కు చెందిన భవనంలో తరగతులు, హాస్టల్ నిర్వహిస్తున్నారు. మొదటి, రెండో సంవత్సరం కలిపి సుమారు 200 మంది విద్యార్థినిలు విద్యాన భ్యసిస్తున్నారు. వంద మందికి పైగా ఉన్న విద్యార్థినిలకు అదే భవనంలో హాస్టల్ వసతి కల్పిం చారు. హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్‌లో గత అనేక రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదు. హాస్టల్ కు ప్రత్యేక బోరు, బావి గాని లేకపోవడంతో మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారు. మిషన్ భగీరథ కుళాయిల నీళ్లు రెండు రోజులకొకసారి రావడంతో నీళ్లు సరిపోవడం లేదు. దీంతో బాలికల స్నానానికి హాస్టల్ బయట ఉన్న బోరింగ్ వద్దకు బకెట్ లతో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. దాంతోపాటు రాత్రి కూడా తాగడానికి నీళ్లు కూడా సరిగా దొరకడం లేదు. వాష్ రూంలలో నీళ్లు సరిపోక దుర్గంధం వెదజల్లుతుంది. హాస్టల్ గదులను, వాష్ రూంలను వారాకొకసారి కూడా శుభ్రం చేయడం లేదు. ఫ్యాన్లు సరిగా తిరగడం లేదు. ఎలక్ట్రిసిటీ సౌకర్యాలు సరిగా లేవు. అంతేగాక హాస్టల్ విద్యార్థినిలకు మెస్‌లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. మెస్‌లో ఉదయం అల్పాహారం సరిగా పెట్టడం లేదు. చివరిగా వచ్చిన వారికి అల్పాహారం సరిపోవడం లేదు. మెస్‌లో కేవలం ఒక కూర సాంబార్, పెరుగు మాత్రమే ఇస్తున్నారు. ఫ్రై కూరలు, స్నాక్స్, పండ్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల లేకపోవడంతో ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో ప్రాక్టికల్స్ చేయడం లేదు. కేవలం థియరీ తరగతులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్స్ తరగతులు నిర్వహించడం లేదు. దీంతో విద్యార్థుల్లో భయాందోళన నెలకొంది. కళాశాలలో ఒక్కొక్క సంవత్సరంలో నాలుగు గ్రూపులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో సీఎస్ఈ, ఈఈ ఈ, ఈసీఈ, సీఎస్ సీ(బీ) నాలుగు కోర్సులు నిర్వహిస్తున్నారు. హాస్టల్ రూంలు సరిపోనూ లేకపోవడంతో ఒక్కొక్క రూంలో 10 నుంచి 15 మంది బాలికలను కేటాయిస్తున్నారు. బాలికల సౌకర్యాలు చూసుకోవడానికి మహిళా వార్డెన్ లేరు. కనీసం హాస్టల్‌లో ఎఎన్ఎం సౌకర్యం కూడా లేదు. ఈఏడాది హాస్టల్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులు సందర్శించి పరిశీలించారు. మీకే సమస్యలు ఉన్నా చెప్పండి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు కాని హాస్టల్ సమస్యలను పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు ప్రిన్సిపాల్‌కు విన్నవించినప్పటికీ చూద్దాం అంటున్నారే తప్ప పూర్తి స్థాయిలో సమస్యలకు పరిష్కారం లభించడం లేదు. హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో బోధనేతర పురుష సిబ్బంది ఒకరు విద్యార్థినిల పై పెత్తనం చెలా ఇస్తున్నాడు. ఎవరైనా విద్యార్థినిలు షాపింగ్ ఇతర అవసరాల కోసం బయటికి వెళ్లి వస్తే ఎవరిని కలిసి వచ్చావు అంటూ ద్వంద్వ అర్థాలతో వేధిస్తున్నారని విద్యార్థినిలు తెలిపారు. ఊరికి దూరంగా మనుషుల సంచారం లేకుండా ఉన్న హాస్టల్ కు సెక్యూరిటీ కల్పించాలని, నీటి సమస్య పరిష్కరించాలని, ప్రయోగశాల రూపొందించాలని, మహిళా వార్డెన్‌ను నియమించాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

## కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలి

● ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జేఎన్‌టీయూ కళావాలలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు భువనగిరి మధు అన్నారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అధికారులు, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి జేఎన్‌టీయూ కాలేజీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, మహబూబాబాద్ జిల్లా నాయకులు రాజేష్, రాకేష్, పవన్, మహేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ సాధనే మా లక్ష్యం

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:



ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ సాధనే మా అంతిమ లక్ష్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈనెల 7న నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడన్నారు. ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ చేయాలని శాంతియుతంగా ఈనెల 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. ప్రతి మాదిగ సంఘాలకతీతంగా మనస్పర్ధలు పక్కకు పెట్టి జాతి అభివృద్ధి కోసం ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు భారీగా తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో చిలుక భిక్షపతి, మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న, మండల దళిత నాయకులు దంతాలపల్లి శ్రీను, దంతాలపల్లి జనార్ధన్, రాంపాక నారాయణ, కుందూరు వెంకన్న, గద్దల వెంకన్న, ఎడెల్లి యాకయ్య, ఈదురు వెంకన్న, ఈదురు ఐలయ్య, మురగుండ్ల పరశురాములు, పాశం రమేష్, గద్దల ఎల్లయ్య, గద్దల యాకూబ్, ఎల్లయ్య, యాసారపు ప్రవీణ్, మైలపాక భిక్షం, గద్దల నరేష్, చింత కరుణాకర్, మైలపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా.. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రురు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తేనంతరం కక్ కట్ చేసి, పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ప్రాధాన్యతగా పనిచేస్తున్న నాకు మీరు అందరూ ఇచ్చే ప్రేమ, మద్దతు నాకు మరింత శక్తినిస్తాయన్నారు. ప్రతి ఒక్కరికీ సేవ చేయడం నా బాధ్యత, నా వంతుగా మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.



## క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట పంచాయతీలో అంకన్నగూడెంలో శ్రీసమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకొని సీతంపేట ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా, ప్రముఖులు ఊరుగొండ శ్రీనివాసరావులు సోమవారం ప్రారంభించారు. యువతలో దాగా ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో భూక్య సర్వేష్‌నాయక్, మాలోతు భాస్కర్‌నాయక్ ల ఆధ్వర్యంలో జరిగే ఈపోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎంఈవో మంకిడి వీర భద్రరావు, రాష్ట్ర టీటీఎఫ్ అధ్యక్షులు మాలోతు శివ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు బానోతు హతీరాం, గ్రామ పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

నవతెలంగాణ-గార్ల:



రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్‌ను తీసుకరాలేక పోయిన బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ టీపీసీసీ పిలుపులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీలు గా గెలిచి కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేవడంలో వైఫల్యం చెందారని మండి పడ్డారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాముగౌడ్, మాజీ సర్పంచ్ జాటోతు రమేష్, నాయకులు భూక్య నాగేశ్వర్‌రావు, గంగావత్ రాంసింగ్, బానోతు హతీరాం, చిలక బాబు, సుందర్, శ్రీను, అశోక్, జవ్వాజి శ్రీను, కోటేష్ తదితరులు ఉన్నారు.

## హోలీ వర్డ్స్ విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన ఎస్పీ**

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లోని హోలీవర్డ్స్ హైస్కూల్ విద్యార్థులు వికారాబాద్ లో జరిగిన 6వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో 11 మంది విద్యార్థులు రాణించి గోల్డ్ మెడల్స్, ఉత్తమమైన ప్రదర్శన బహుమానం గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ జయశ్రీ తెలిపారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యా ర్థులు, మేనేజ్‌మెంట్ జిల్లా ఎస్పీ కె.సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ కలువగా బహుమతులు అందించి, విద్యార్థులను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులు అభినయ్, అస్రా, కీర్తన నిత్యశ్రీ, మనోజ్, ప్రవీణ్, మదియా, ఫిర్‌దోస్, మినహా ఫిర్దోస్, రూబెన్, విష్ణు, రాహూల్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్తేరు జయశ్రీ, డైరెక్టర్ అనుదీప్, కోచ్ జమీద్, కరాటే సిస్టర్స్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం ఫిబ్రవరి 4, 2025
www.navatelangana.com


## రైల్వేలో విద్యుద్దీకరణ వందేళ్లు పూర్తయిన సందర్భంగా ర్యాలీలు

నవతెలంగాణ-నెక్కొండ




భారతీయ రైల్వే సంస్థ తన ప్రగతిలో ఈ ఏడాది 2025తో వందేళ్లు పూర్తి చేసుకుని ఒక విశిష్ట మైలురాయిని చేరుకుందని రైల్వే ఎస్ఎస్ఈ టిఆర్డీ రాజు అన్నారు. రైల్వేలో విద్యుద్దీకరణ వందేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం నెక్కొండలో రైల్వే అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మొదటి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ రైలు 1925, ఫిబ్రవరి 3న విక్టోరియా టర్మినస్ నుండి కుర్లా రైల్వేస్టేషన్ నడుమ పరుగుతీసిందన్నారు. కాలక్రమేనా ఎన్నో మార్పులు, చేర్పులు చేసుకుని దేశంలో 97శాతం రైల్వే విద్యుద్దీకరణ పనులు వందేళ్లలో సుదీర్ఘ ప్రయాణంలో పూర్తి చేసుకుందన్నారు. డిజిల్ ఇంజిన్‌తో పోల్చుకుంటే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ లోకో అధిక వేగంతో భారీ సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల రవాణా సులభతరం చేసిందన్నారు. ఆదాయంలో పొదుపుగా, పర్యావరణ కాలుష్య నివారణలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ సాధించిన పురోగతిని సిబ్బందిని ప్రశంసించారు. ర్యాలీలో నెక్కొండ రైల్వే ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్షల డప్పులు, వేల గొంతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖానాపురం

హైదరాబాద్ నగరంలో మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్షల డప్పులు-వేల గొంతుల కార్యక్రమానికి మండలంలోని మాదిగలు భారీ మొత్తంలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నేలమారి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎంఎస్పీ పార్టీ అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ్ దీప్ ఇన్చార్జి,రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ పాల్గొని వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.కార్యక్రమంలో అందె రవి, యాసారపు సోమయ్య, కొడాలి రవి, కొత్తూరు మాజీ సర్పంచ్ జేరిపోతుల వెంకటేశ్వర్లు, బత్తిని నరసయ్య పెళ్లి సుధాకర్, వేల్పుల యాకయ్య,బొల్లం వీరస్వామి, సోమారపు రవి, బత్తిని రుద్రయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే అరూరికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ తల్లి సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం పర్వతగిరి మండలానికి చెందిన పలు పార్టీల నాయకులు ఉప్పుగల్ గ్రామంలోని నివాసంలో ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం మనోజ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, చౌటపెల్లి సొసైటీ చైర్మెన్ గొర్రె దేవేందర్, సీనియర్ నాయకులు బిచ్చా నాయక్, బూర శ్యామ్, జంగిలి యాకయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జీపీ మల్టీపర్పస్ వర్కర్ మృతి

### పరామర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింత నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్న తాళ్ల ప్రభాకర్ సోమవారం మృతి చెందాడు. తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకటస్వామి ప్రభాకర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ పంచాయతీ నుండి రూ.10వేలు అంత్య క్రియలు చేయడానికి అందజేశారు.ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత, నాయకులు చలపతిరావు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో

నవతెలంగాణ-రాయపర్తి



కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సోమవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చూపెడుతున్న మొండి వైఖరిని ప్రశ్నిస్తూ చేపట్టిన రాస్తారోకోలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై ఇరువైపులా వందల వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే విచ్చేసిన స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ వారితో మాట్లాడి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు ఈఎంసి వైస్ చైర్మన్ కష్టారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కష్ణమాచార్యులు, మండల నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఉలేంగుల నర్సయ్య, యాదగిరి, గబ్బేట బాబు, బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అఫ్రోజ్ ఖాన్, పెండ్లి మహేందర్ రెడ్డి, వల్లపు కుమార్, చిర్ర మల్లయ్య, మచ్చ నిల్లయ్య, మచ్చ రమేష్, పిరని ప్రవీణ్, చెడుపాక వెంకటేష్, శ్రీను, పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పిల్లలకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-కాశిబుగ్గ



వసంత పంచమి సందర్భంగా సోమవారం పలు పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కాశిబుగ్గలోని స్టాండర్డ్ హై స్కూల్‌లో సరస్వతిదేవి జన్మదినం సందర్భంగా పూజలు చేశారు. అనంతరం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణకర్ రాజు మాట్లాడుతూ వసంత పంచమి రోజు చాలామంది తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించాలనే భావన ఉంటుందని, వ్యాసుడు కూడా అమ్మవారిని స్మరించుకొని తమ గ్రంథాలను మొదలుపెట్టే వారిని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయ వీర్రాజు సైకాలజిస్ట్ రమాదేవి, విరూపాక్ష లింగ, ఏఎంసి మాజి చైర్మన్ రవీందర్ బాబు, దయాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఖిలా వరంగల్‌లో :** ఖిలా వరంగల్ తూర్పుకోటలోని అంగన్వాడీ సెంటర్, సంఘం బడిలో సోమవారం వసంత పంచమి సందర్భంగా చిన్న పిల్లలకు 37వ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలను ప్రతిరోజు అంగన్వాడి సెంటర్‌కి పంపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మేకల స్వర్ణలత ఆశా వర్కర్ కవిత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా 'ఎస్ఆర్ఆర్'

నవతెలంగాణ-రాయపర్తి



మండలవ్యాప్తంగా బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుంది. మండలంలోని పన్యానాయక్ తండాకు చెందిన మాలోత్ సాయమ్మ, శివరామపురం గ్రామానికి చెందిన చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో మండలంలో సేవాకార్యక్రమాలు నభూతో నభవిష్యతి అన్నట్లుగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతకుల రంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, నాగపూరి సోమయ్య, జగన్, ఎస్ఆర్ఆర్ ప్రతినిధులు పసునూరి యకూబ్‌రెడ్డి, చెడుపాక యాకయ్య, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, విరస్వామి, అంజయ్య, ప్రభాకర్, కృష్ణమూర్తి, రవి, బందు యాకయ్య, మహేందర్, రాంనర్సయ్య, యాకయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



బీజేపీ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులుగా రెండోసారి నియమితులైన గంట రవికుమార్‌ను సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ కన్వీనర్ శ్రీరామ్ భూపాల్, వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, హనుమకొండ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బర్ల నవీన్, హసన్‌పర్తి మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి పాల్గొన్నారు.



## డీట్ వెబ్ సైట్‌లో నమోదు చేసుకునేలా కృషి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

డీట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు, ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థులకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అధ్యక్షతన డీట్‌పై జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్న్‌షిప్, డిగ్రీ పూర్తయిన విద్యా ర్థులకు కావాల్సిన అప్పరేంటిషిప్‌ల సమాచారంతో పాటు యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యోగ కల్పనకు తోడ్పడుతుందని అన్నారు. నిరుద్యోగులకు, కంపెనీలకు మధ్య వారధిలా ఉండేలా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. కంపెనీల్లోని ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీస్షిప్, ఇంటర్న్‌షిప్‌ల వివరాలు దీనిలో అందు బాటులో ఉంటాయని, మనుఫ్యాక్చరింగ్, ఐటి, ఫార్మా, అగ్రికల్చర్, మొదలగు రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు) నమోదు చేసుకుని నిరుద్యోగులు, డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటే, కంపెనీలే నేరుగా ఎంపిక చేస్తాయని, ఇందులో నమోదైన అభ్యర్థులకు కంపెనీలు తమ అవసరాలకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. అభ్యర్థులకు కంపెనీలే నేరుగా మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ పంపడంతోపాటు కాల్‌చేసి పిలుస్తాయి. ఇందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని కంపెనీలే డైరెక్ట్‌గా అభ్యర్థులతో మాట్లాడతాయని కలెక్టర్ తెలిపారు.ఈ డిట్ సెబ్సైట్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని నమోదు చేసుకుని నైపుణ్యత ఆధా రంగా ఉద్యోగ సమాచారాన్ని పొందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ లక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సాల్మాన్ రాజు, డీఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 04 2025 | www.navatelangana.com



## రామచంద్రపు యాకయ్యకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం:



గుండె పోటుతో బాధపడుతూ రామచంద్రపు యాకయ్య(64) సోమవారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ సభ్యులు రామచంద్రపు మురళి, వల్లాల భిక్షంలు అరుణ పతాకాన్ని కప్పి విప్లవ జోహారులు అర్పించి వారి కుటుంబానికి, బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాని, సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.ఈప్రాంతంలో పార్టీ నిర్వహించే అనేక ప్రజా పోరాటాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ దొరస్వకు కొరియర్‌గా పని చేస్తూ కష్టజీవులైన వ్యవసాయ కూలీల రేట్లు, పాలేర్ల వేతనాల పెంపు కై ముఖ్య భూమికను పోషించాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జాను, దంతాలపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్‌రెడ్డి, బోనగిరి లింగమూర్తి, సుంకరి అంజయ్య, రమేష్, రాంబాబు, చిలుక సంపత్, పవన్, ధనుంజయ్, చిలుక భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-బయ్యారం:



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై వివక్షతను నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు వివక్ష చూపించిన తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, మల్యాల వీరారెడ్డి, గుగులోతు కిషన్ నాయక్, రామునాయక్, తమ్మిశెట్టి వెంకటపతి, తగెరె సతీష్‌రెడ్డి, మంగీలాల్, శ్రీనివాస్ రెడ్డి, బాబా, లక్ష్మి, అన్నపూర్ణ, రవినాయక్, నాగేందర్, మధుకర్ రాజ్, నాగరాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ..

నవతెలంగాణ-ఇనుగుర్తి



వసంత పంచమిని పురస్క రించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని సరస్వతీ అమ్మ వారి విగ్రహానికి సోమవారం విశేష పూజాధికాలు నిర్వ హించారు. స్థానిక పాఠశాలలో 1993-94 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో నెలకొల్పిన సరస్వతి తల్లి విగ్రహానికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇనుగుర్తి గ్రామానికి చెందిన బొబ్బిలి మహేందర్‌రెడ్డి గత ఆరు సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఆల్ఇన్‌వన్ పుస్తకాలు తమ సొంత ఖర్చులతో అందజేశారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టులలో ప్రథమ, ద్రుతీయ స్థాయిలో విజేతలైన విద్యార్థులకు నగదు పారితోషికం అందించి విద్యార్థులకు అండగా నిలిచి విద్యార్థుల ఆదర అభిమానాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పూతల ప్రేమ్‌చందర్, హనుమాండ్ల యాకూబ్‌రెడ్డి, కూలిపాక నారాయణ, ఎండీ.అమీర్, పెద్దూరి రమేష్, సామల వెంకన్న, బైసా ఉపేందర్, నాగేంద్రచారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మీ-సేవాసెంటర్లలో సదరం స్లాట్లు బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపుల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్లను ఇచ్చుటకు గాను ఫిబ్రవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను ఫిబ్రవరి 4న(నేడు)మధ్యాహ్నం 12గంటలకు అన్ని మీ-సేవా సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగునని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖాధికారి మధుసూదన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మహబూబాబాద్‌లో హాజరు కాగలరని తెలిపార

# విద్యార్థులతో ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన..!?




● హరిపిరాల ఘటనతో ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కొందరి గురువుల వికృత చేష్టలతో ఉపాధ్యాయ వృత్తికే మచ్చ నెలకొంటోంది. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడి ఉదంతం నిదర్శనంగా నిలుస్తోంది. అభంశుభం తెలియని చిన్నారుల పట్ల ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన పట్ల విసిగి వేసారిన చిన్నారులు వారి తల్లిదండ్రులకు విషయం చెప్పారు. దీంతో వారు స్థానికులతో కలిసి పాఠశాలకు చేరుకొని సదరు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈఘటన పోలీస్‌స్టేషన్ దాకా చేరి విచారణకు దారితీసినట్టు తెలిసింది. ఇలాంటి ఘటనలు మండలంలోని పలు పాఠశాలల్లో జరుగుతున్నట్లు సమాచారం. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ కొందరు రియల్‌ఎస్టేట్, ఫైనాన్స్, చిట్టీలు నడపడం, ఎల్‌ఐసీలు చేయడం, యూనియన్ల పేరుతో తిరగడం, అధికార పార్టీ నాయకుల చెంత చేరి వారి జపం చేయడం, విధులకు ఎగనామం పెట్టడం షరా మామూలుగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్లాట్లు అమ్మి పెడుతూ విద్యావ్యవస్థ నీరుగారుస్తున్న పరిస్థితి నెలకొంది. కాగా ఉపాధ్యాయులు యూనియన్ కార్యకలాపాలపై ఎక్కువ దృష్టి సారిస్తూ పాఠశాలకు డుమ్మా కొడుతున్నారని, ప్రతినెలా 5, 6 రోజులు సెలవులు పెడుతున్నారని తెలిసింది. తొర్రూర్ డివిజన్ పరిధి నెల్లికుదురు, దంతాలపల్లి, తొర్రూరు, పెద్దవంగర తదితర మండలాల్లో పనిచేసే ఉపాధ్యాయుల తీరుపై కూడా విమర్శలు రావడం గమనార్హం.

### ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి



ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి. విద్యార్థులకు మంచి విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. వీరు చేసే పనుల వల్ల గ్రామాల్లోని పాఠశాలలకు చెడు పేరు వచ్చే అవకాశం ఉంది.

కొండ వెంకన్న, హరిపిరాల

### చర్యలు తీసుకోవాలి



పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులను భావిభరత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులు నేడు పాఠశాలలకు ఎగనామం పెట్టి విద్యార్థులను వేధిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, ఎండీ.యాకూబ్

## జేఎన్టీయూ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

● పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బానోతు దేవేందర్

నవతెలంగాణ-బయ్యారం:



జిల్లా కేంద్రంలోని జేఎన్ టీయూ కాలేజీలో ఉన్న సమ స్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ మహ బూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోతు దేవేం దర్ అన్నారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మం డలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అధికారులు, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి జేఎన్‌టీయూ కాలేజీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు సిద్దు, వినేష్, ప్రకాష్, కృష్ణ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రచ్చ కుమార్ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మండలంలోని గుర్తూర్ గ్రామానికి చెందిన రచ్చ కుమార్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించి అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, దుబ్బ రాజశేఖర్, సౌడా రమేష్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము , గట్టు రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బడ్జెట్ కాపీల దగ్ధం..

నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 కేంద్ర బడ్జెట్ లో పేదలకు. రైతులకు. అసంఘటితరంగ కార్మికులకు. విద్యా, వైద్య రంగాలకు. తీవ్రమైన నష్టం జరిగిందని వివిధ రంగాలకు నిధులు కేటాయించటంలో వైఫల్యం జరిగిందని, ఈ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, సంపన్నులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ఉందని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు . సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక బస్‌స్టాండ్‌సెంటర్ లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిరసన తెలియజేస్తూబడ్జెట్ కాపీలను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మరి పెడ మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, దొంతు మమత, కొండ ఉప్పలయ్య దొంతు సోమన్న భయ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సురేష్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన జలగం యాకయ్య (35) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, యాకయ్యలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు బోనగిరి లింగమూర్తి, మహమ్మద్ జానీ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం వినోద్‌గౌడ్, రమేష్, ఏదునూరి రాములు, యూత్ అధ్యక్షుడు చిలుక సంపత్, జలగం సతీష్, జలగం పవన్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యారంగ సమస్యల కొరకు పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ 2025వ సంవత్సర డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకే అన్ని విద్యార్థి సంఘాలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, సాకేత్ రెడ్డి, కునూరి భగత్, దొంతరబోయిన హరి శివకృష్ణ, పవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో కోల్ శుద్ధి కర్మాగారం స్థాపించాలి

**డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

జిల్లా కేంద్రంలో కోల్ శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ.....జిల్లాలో సింగరేణి జెన్కో ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక యువత పట్టణ ప్రాంతాలకు వెళ్లి చదువుకు తగిన ఉద్యోగాల ఉపాధి అవకాశాలు లభించక కూలీలుగా మారుతున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. మరోపక్క గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలున్నాయన్నారు. జిల్లాలో సింగరేణి జెన్కో ఆధారిత పరిశ్రమలు,కోల్ శుద్ధి కర్మాగారం సిమెంట్ కర్మగారని స్థాపించడం వల్ల జిల్లాలో ఉన్న 75శాతం మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లబిస్తాయన్నారు. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయేందుకు కృషి చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్, జిల్లా ఉపాధ్యక్షురాలు బందు సుజాత, జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

**నవతెలంగాణ-మహదేవపూర్**

పలిమెల ఎస్సై జంగిలి రమేష్ ఆధ్వర్యంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు పలిమెల మండలం తరపున యువ క్రీడాకారులకు క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించాలని వారు ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకుని విలువలతో కూడిన ఆటను ప్రదర్శించాలని సూచించారు.




## 108 సిబ్బందికి ఉత్తమ ప్రశంస పత్రాలు అందజేత

**నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం**

మహాముత్తారం మండల కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్న పైలెట్స్ వేముల స్వామి, పైడాకుల సంపత్ లు మండల ప్రజలకు అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ లో అత్యవసర సేవలు అందిస్తూ, అంబులెన్స్ మెయింటెనెన్స్ చూసుకుంటూ బెస్ట్ కేఎంపిఎల్ గత ఆరు నెలలుగా రిపోర్ట్స్ ప్రకారం ఎన్నో అత్యవసర సేవలు అందిస్తూ, బెస్ట్ కేపీఎల్ తీసుకువచ్చినందుకు ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ గుర్తించి బెస్ట్ ఉత్తమ పైలట్‌గా, స్టార్ అవార్డ్స్ ప్రశంస పత్రాలను భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ అందజేశారు. అత్యవసర సేవలు మండలంలోని ప్రజలకు అందిస్తూ ఇంకెన్నో బెస్ట్ ఉత్తమ అవార్డ్స్ తీసుకోవాలని మేనేజర్ ఆకాంక్షించారు.



## అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-1, అన్నారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని 2025-26 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి నర్సరీ విద్యార్థులకు అక్షర అభ్యాసం చేపించి నూతన ప్రవేశాలకు ఆహ్వానం పలికామని అంగన్వాడీ టీచర్లు దామరకుంట విజయ, మంచినీళ్ల శ్రీలత తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘించినందుకు జైలు శిక్ష

**నవతెలంగాణ-మహదేవపూర్**

నిబంధనలు ఉల్లంఘించి వ్యక్తికి జడ్జి జైలు శిక్ష విధించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. మహదేవ్‌పూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన కొల రవీందర్ కోర్టు వాయిదాలకు హాజరు కాలేదు. దీంతో మేజిస్ట్రేట్ వారెంట్ ఇవ్వగా పలిమెల ఎస్సై జె రమేష్ అతనిని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచాడు. విచారించిన అనంతరం అతనిని పరకాల జైల్‌కు తరలించారని ఎస్ఐ తెలిపారు.

## చెట్టుకు ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

**నవతెలంగాణ-టేకుమట్ల**



ప్రమాదవశాత్తు చెట్టుకు బైక్ ఢీకొట్టి వ్యక్తి మృతిచెందిన సంఘటన టేకుమట్ల మండలం రాఘువాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గిద్దె ముత్తరం గ్రామానికి చెందిన విద్యార్థి పంచిక పవన్(19) తోటి స్నేహితులతో కలిసి మద్యం సేవించి తన మోటార్ సైకిల్ పై మంగళవారం రాత్రి వస్తున్నాడు. రాఘువాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో పవన్ తలకు తీవ్రగా యమైంది. ఆసుపత్రికి తీసుకెళుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మైనర్లకు బైక్ ఇవ్వవద్దని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ఇలాంటి ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు.

# సెంట్రల్ లైటింగ్‌తో ఏటూరునాగారానికి కొత్త శోభ

**మంత్రి చొరవతో నెరవేరిన ప్రజల కల**

**నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో వైజంక్షన్ నుంచి ఏటూరునాగారం కూరగాయల మార్కెట్ వరకు సెంట్రల్ లైటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ములుగు జెడ్పీ చైర్మన్‌గా ఉన్న జగదీష్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తా అన్నారు. కానీ, నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుడు సాధ్యం కాలేదు. సీతక్క ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారంలో కొనసాగిన సందర్భంలో ఏటూరునాగారానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రెండు కిలోమీటర్ల మేర 75 లైట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. గత మూడు నెలల క్రితమే రూ.75 లక్షల నిధులు మంజూరు అయిన వెంటనే మంత్రి సీతక్క సెంట్రల్ లైటింగ్‌కు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు ప్రారంభించగా పనులు చివరి దశకు వచ్చాయి. మరో వారం రోజుల్లో మండల కేంద్రంలో విద్యుత్ లైట్ల వెలుగు విరజిమ్మనున్నాయి. దీంతో ఏటూరు నాగారానికి నూతన శోభ సంతరించుకోనుంది. మంత్రి ఇచ్చిన హామీలను వేగంగా నెరవేర్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సూచన్ల మేరకు సెంట్రల్ లైటింగ్ కోసం స్థానిక జిల్లా నాయకులైన ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, చిటమట రఘు, ఆయూబ్, వావిలాల ఎల్లయ్య, సులేమాన్ తదితరులు కృషి చేస్తున్నారు.

## కొమురంభీం పోరాటం దేశానికే స్ఫూర్తి..

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**నవతెలంగాణ-మహదేవపూర్**




నాడు అనేక జాతులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమురం భీం చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పలిమెల మండలానికి సమీపంలోని కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, యువ నాయకుడు జక్కు రాకేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని గుర్తు చేశారు. గిరిజనులు కన్నాయిగూడెంలో కొమురం భీం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్దించారని గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపోలేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా నిలుస్తుందని అన్నారు. ఆయన వెంట మహాదేవపూర్, పలిమెల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కొమురంభీం విగ్రహం ఏర్పాటు

**నవతెలంగాణ-ములుగు**




ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సోమవారం ఆదివాసీ తుడుందెబ్బ ఆధ్వరంలో కొ మురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ఆవిష్కరణకు మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య హాజరయ్యారు. సూర్యకి తుడుం దెబ్బ ఆది వాసి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సూర్య మాట్లాడుతూ మండల నడిబొడ్డున కొమురం భీమ్ విగ్రహం పెట్టినమంటే అది మన గొప్పతనం కాదు విగ్రహం మనతో పెట్టించుకున్న కొమురం భీమ్ గొప్పవాడని అన్నారు. ఆదివాసి చట్టాల గురించి గానీ ఆదివాసిలా హక్కులకై ముం దుండి చేయూతను అందిస్తామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మైనార్టీ సెల్ బీసి సెల్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ ఆదివాసి సంఘాల అధ్యక్షులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి



**కాళేశ్వరం దేవాలయంలో పోటెత్తిన ప్రజలు**

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో వసంత పంచమి అక్షరాభ్యాసం సంద్రంగా ప్రజలు గోదావరి నదిలో పుణ్య స్నానం ఆశ్రయించి అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి చిన్నపిల్లలకు సరస్వతీ దేవాలయంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులు తక్కువ రావడంతో అనేక ఇబ్బందులకు గురయ్యారు. కాళేశ్వరం బస్టాండ్‌లో అదనంగా బస్ సౌకర్యం కల్పించకపోవడంతోపాటు ఆర్టీసీలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో సందర్శకులు ఇబ్బందులకు గురయ్యారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్‌లో అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు.

**కోటగుళ్లలో...**

**గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపేశ్వరుడు, నందీశ్వరుడిని భవాని మాతను పట్టు వస్త్రాలతో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని శాంతి నికేతన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వసంత పంచమి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాలలో జరిగిన చిన్నారుల అక్షరాభ్యాసం, సరస్వతి పూజ కార్యక్రమాలను తిలకించారు. ఏటా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు దేశ సంస్కృతీ సాంప్రదాయాలను నేర్పించడం వల్ల భవిష్యత్ తరాలకు అందించటానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో సాంకేతిక మోజులో పడి మన సంప్రదాయాలను మరిచిపోతున్నారని అన్నారు. వాటిని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టేకుమట్ల శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కత్తి సంపత్ గౌడ్, కొయ్యల చిరంజీవి, తోట గట్టయ్య, గునిగంటి మహేందర్‌గౌడ్, వంగ నరేష్, వైనాల యశ్వంత్,పోలు దాసరి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరం దేవాలయంలో...**

**మహదేవపూర్ :** మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా మహా సరస్వతి ఆలయంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి చిన్నారులకు పలక బలపాలు పంపిణీ చేశారు. 165 మంది అక్షర శ్రీకారం లడ్డు ప్రసాదాల ద్వారా రూ.2లక్షల40వేలు ఆదాయం వచ్చిందని ఈవో ఎస్ మహేష్ తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రముఖులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సౌర శక్తితో రైతులకు ఆదాయం

**టీజీఎన్పిడిసిఎల్**

**ములుగు డీఈ నాగేశ్వరరావు**

**నవతెలంగాణ - ములుగు**



ములుగు జిల్లాలోని రైతులు వారికి సంబంధించిన బంజరు భూములు, వ్యవసాయానికి అనుగుణంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చునని టిజిఎన్పిడిసిఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. అర్హత గల లబ్ధిదారుల నుండి సోలార్ ప్లాంట్లు పెట్టుకోవడానికి వాళ్ల పేర్లు పొందుపరచడానికి అవకాశం ఉందన్నారు. 4000 ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్లు, 500 కేడబ్ల్యూ నుండి 2 ఎండబ్ల్యూ వరకు ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఒక మెగావాట్ పవర్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 3.5ఎకరాల నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. వివరాలు, దరఖాస్తు నమోదుకు www.tgredco.telangana.gov.in వెబ్సైట్లో లాగిన్ కావాలని కోరారు. ఆసక్తిగల రైతులు ఈనెల 22 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టీజీ రెడ్కో డిజియం 6304903933, జీఎం 9000550974 నెంబర్లను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని డీఈ కోరారు.

## బాధితులకు అండగా బీఆర్ఎస్

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



అధైర్య పడొద్దు అని, బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోట రాజేష్‌గౌడ్ కుటుంబాన్ని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్,మాజీ గ్రం థాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి యారీస్‌యాదవ్, నాయకులు యాదగిరావు, తాజొద్దీన్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఏడు నూతుల నిషిధర్ రెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**



బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా రేగొండ మండలానికి చెందిన ఏడు నూతుల నీషిధర్ రెడ్డిని ఎన్నుకున్నట్లు సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యండల లక్ష్మి నారాయణ, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కడకంచి రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో బీజేపీ పార్టీ ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తానని అన్నారు. తనను ఆదరించిన పార్టీ పెద్దలకు కార్యకర్తలకు, రాజకీయ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ములుగు జిల్లా టీజీవో డైరీ ఆవిష్కరణ

**నవతెలంగాణ - ములుగు**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆవిష్కరించారు. జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అధికారులను ప్రశంసించారు. జరగబోయే ఎలక్షన్లలో ఎలాంటి లోపాలు లేకుండా మరింత కష్టపడి పని చేయాలని రాష్ట్రంలోనే ములుగు జిల్లాకు ప్రత్యేక పేరు తీసుకురావాలని సూచించారు. టీజీవో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్‌రావు మాట్లాడుతూ త్వరలోనే టీజీవో సొంత భవనానికి శంకుస్థాపన ఉంటుందన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, ఏం సంపత్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల జీవన్‌కుమార్, సహాధ్యక్షులు ఆర్ రామకృష్ణ, కోశాధికారి ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఎస్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



## వాయిద్య కళాకారుల మండల కమిట ఎన్నిక

**అధ్యక్షులుగా తాళ్ల లక్ష్మీ నరసయ్య,**

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చించు రవి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అంకూస్**

**నవతెలంగాణ - ములుగు**

ములుగు మండల బ్యాండు వాయిద్య కళాకారుల మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు యండి అంకూస్ అధ్యక్షత వహించగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం కిరణ్ హాజరై మండల కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలని అన్నారు. తమకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని కోరారు. కాగా మండల అధ్యక్షులుగా తాళ్ల లక్ష్మీ నరసయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చించు రవి, ప్రధాన కార్యదర్శిగా ఎండి అంకూస్, మండల గౌరవ అధ్యక్షులుగా డి ఐలయ్య, గొంది సాంబయ్య, ఎండి జానీ పాషా, ఉపాధ్యక్షులుగా కడారి సాంబయ్య, ముఖ్య సలహాదారులుగా డి. మహేందర్, సంగు ఓదెలు, జెర్రిపోతుల సమ్మయ్య, తంగళ్ళపల్లి కుమార్, గింది సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగు సంవత్సరాల పాటుగా కొనసాగే ఈ కార్యవర్గం బ్యాండ్ వాయిద్య కళాకారులకు అండగా ఉండాలని వారు ప్రమాణం చేశారు.




## కొనసాగుతున్న కంటి ఆపరేషన్ క్యాంపులు

**నవతెలంగాణ- ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం 11వ విడత ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్, బిపి,షుగర్ తదితర సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ములుగులో క్యాంపు నిర్వహించారు. బీపీ షుగర్ కంటి చెకప్ దాదాపు 144 ఓపి చూశారు. అందులో 44 మంది కంటి ఆపరేషన్ కు హైదరాబాద్ శంకర హాస్పిటల్‌కు పంపించారు. బీఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న హాజరై మాట్లాడారు. ఇలాంటి క్యాంపులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఫీనిక్స్ ఫౌండేషన్‌తో మరిన్ని క్యాంపులు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. నిరుపేద ప్రజలకు ఏదో ఒక విధంగా సేవ చేయాలనే దృక్పథంతో వినూత్న కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొం దుతుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుండాలపు రాజు గం గపుత్ర, వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,బాదావత్ రాజ్ కుమార్, అన్నారపు నాగర్జున కన్నెబోయిన విక్రమ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, మంగులాల్, కిట్టు నాయక్, జన్ను దేవేందర్, ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులుగా సిరికొండ బలరాం రెండోసారి ఎన్నిక

**నవతెలంగాణ -ములుగు**



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఎన్నికల సంఘటన పర్వం 2025 లో భాగంగా ములుగు జిల్లా అధ్యక్షులుగా సిరికొండ బలరాంను రెండోసారి బీజేపీ ప్రకటించింది. సిరికొండ బలరాం గత 35 సంవత్సరాలుగా భారతీయ జనతాపార్టీ లో క్రియాశీలకంగా పార్టీ సిద్ధాంతాలకనుగునంగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరోసారి ములుగు జిల్లా అధ్యక్షులు ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, కేంద్ర సహాయ హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ జీకి, తెలంగాణ ఇంచార్జీ సునీల్ బన్సల్‌కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావుకి, జోనల్ ఇంచార్జీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

9

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

మంగళవారం | ఫిబ్రవరి 04, 2025 | www.navatelangana.com


## దాసరి కల్పనకు కలెక్టర్‌చే సన్మానం




**నవతెలంగాణ-సుబేదారి**

న్యూ ఢిల్లీలో నిర్వహించిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకల కు హాజరైన శాయంపేట మండలానికి చెందిన దాసరి కల్పనను సోమ వారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సన్మానించారు. దాసరి కల్పన స్వయం శాఖ సంఘంలో చేరి అంచె లంచెలుగా ఎదిగి, గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ ద్వారా అనేక జీవనోపాదులను సృష్టించు కుని, ప్రస్తుతం నాన్ ఓవెన్ బ్యాగ్స్ తయారీ యూనిట్‌ను రూ.20 లక్షల తో శాయంపేటలో ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం ఒక మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. నెలకు రూ.10 లక్షల టర్నోవర్ కలిగి సంవత్సరానికి కోటి 20 లక్షల టర్నోవర్ తో విజయవంతంగా తన యూనిట్ ని నిర్వహించుచున్నది. తనతో పాటు 8 మంది పేద మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. సెర్ప్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది లక్పతి దీదీ లు పాల్గొనగా అందులో కేంద్ర మంత్రితో ముఖాముఖిలో పాల్గొనేందుకు దాసరి కల్పన మాత్రమే ఎంపికయ్యారు. తను నిర్భయంగా జాతీయ భాషలో తన సక్సెస్ స్టోరీని కేంద్ర మంత్రి ముఖాముఖిలో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, ఏపీడీ సుధీర్, డిపిఎంలు అనిల్, శ్రీకాంత్, ప్రకాశ్, ఏపీఎంలు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై వాకాతాన్ ప్రతిమ ఫౌండేషన్ అవగాహన

**నవతెలంగాణ-నక్కలగుట్ట**

నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా బాలసముద్రం లోని కాలోజీ కళా క్షేత్రంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్ మెంబర్ డాక్టర్ బోయిన్ పల్లి హరిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ ఇకపై మరణ శిక్ష కాదని వైద్య శాస్త్రంలో పురోగతితో ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స ప్రాణాలను కాపాడుతుందని, ప్రజలకు అవగాహన కల్పించడం, భయం లేకుండా సహాయం పొందేలా ప్రోత్సహించడం ఈ క్యాన్సర్ దినోత్సవం అవగాహన, ఆశను వ్యాప్తి చేయడంలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిమఫౌండేషన్ 2వేలమందిపాల్గొనే ర్యాలీ పబ్లిక్ గార్డెన్ నుండి ప్రారంభమై కాళోజీ కళాక్షేత్రం వద్ద ముగుస్తుందన్నారు.

## బస్సుసౌకర్యం ఏర్పాటు చేయాలని వినతి

**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని సర్వాపూర్‌కు చెందిన దండు సుధాకర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పరకాల డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. పరకాల నుండి కూతవేటు దూరంలో ఉన్న సర్వాపూర్‌కు బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డీఎం వెంటనే స్పందిస్తూ రానున్న రోజుల్లో సర్వాపూర్‌కు బస్సుసౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మళ్లీ అన్యాయం

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ గత బడ్జెట్ లాగానే మళ్లీ గుండు సున్నా ఇచ్చిందని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. 2025-26 ఆర్థిక బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకుండా చిన్నచూపు చూపిన బీజేపీ అగ్ర నాయకులు నరేంద్ర మోడీ, అమీత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం ఒంటెద్దు పోకడలకు నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు పింగిళి వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, జోరుక పూల, బత్తుల ఎల్లమ్మ, చిర్ర విజయకుమార్, ఎల్ఐసి వెంకన్న, మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ-ముగ్గురికి గాయాలు

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

హసన్ పర్తి మండల శివారులో హైదరాబాద్ నుండి భూపాలపట్నం హైవే (ఔటర్ రింగ్ రోడ్డు )పై ముచ్చర్ల-నాగారం క్రాస్ దగ్గర బైకును కారు ఢీకొనగా బైక్ పై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన కుమారస్వామి, యాదగిరి, ప్రకాష్ ముగ్గురు హసన్ పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన వారుగా పోలీస్ లు వెల్లడించారు.

## కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కడుపునొప్పి తాళలేక జీవితంపై విరక్తి చెంది ఓ అవివాహిత మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన తోడుసు స్రవంతి(24) గతకొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ అనారోగ్యానికి గురైంది.కడుపునొప్పి భరించలేక, జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి సమ్మయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

## 'లక్ష డప్పులు-వేల గొంతులు' జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-ఆత్మకూరు**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన జయప్రదం చేయాలని విశ్వ రత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండెల బిక్షపతి పిలుపునిచ్చారు. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను ఆయన అనుచరులతో కలిసి విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కై విశ్వరత్నా సమాజ నిర్మాణ సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నదన్నారు. హైదరాబాద్ లో జరిగే మహా ప్రదర్శన లో ప్రతి గ్రామం నుండి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉప్పరి మొగిలి మాదిగ మంగలపెల్లి నవీన్, దుప్పటి శంకర్, నీలం కుమార్ , పెండెల కర్ణాకర్ , సీనియర్లు మామిడి జంపయ్య , రవి, గోవిందా సారంగ పాణి, సాంబయ్య కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయవలసిందిగా వేడుకుంటున్నారు.

## క్యాలెండర్ గొప్పతనం ఎన్నటికీ తగ్గదు ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కొడకండ్ల**



కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పూర్వకాలం నుండి ఆనవాయితీగా వచ్చిన క్యాలెండర్ గొప్పతనం భవిషత్ లో ఎన్ని తరాలు మారిన తగ్గిపోదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు దరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఫొటోతో ఏర్పాటు చేసిన జేబు క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1582 సంవత్సర కాలం నుండి గ్రేగోరియన్ క్యాలెండర్ ప్రచారంలో ఉందని ఆమె అన్నారు. నాటి ఆధునిక అవసరాల కోసం క్యాలెండర్ ఎంతగానో ఉపయోగపడిందని సంస్కృతుల కలయికకు వివిధ దేశాల సమయపాలన తెలుసుకునేందుకు క్యాలెండర్ ఒక సాధారణ వ్యవస్థ లాగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ మండల నాయకులు నాగరాజు బిక్షపతి సునీల్ రెడ్డి యాకుబ్ ముఖ్య నాయకులు మధుసూదన్ యాకయ్య వీర్య నాయక్ క్రాంతి కుమార్ జంపాల శ్రీను అనేకమంది అభిమానులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రదర్శనకు తరలిరావాలి

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ గడ్డమీద నిర్వహించే వేల గొంతులు లక్షల డప్పులు మాదిగల సంస్కృతిక మహా ప్రదర్శనకు డప్పుతో రావాలని, దగావడ్డ గుండెలే చప్పుడే 'డప్పుల సప్పుడై' మోగాలని ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల ఉపేందర్ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ లింగాలఘనపూర్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ అధ్యక్షత ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరసింగ రవి మాదిగ, నల్ల ఉపేందర్ మాదిగ, మండల కార్యదర్శులు చింతల కనకరాజు మాదిగ, సీత అనిల్ మాదిగ, గట్టగల్ల బాబు మాదిగ, సందేన శ్రీహరి మాదిగ, ఆంజనేయులు మాదిగ, చింతల చంద్రమౌళి మాదిగ, జనగామ ప్రవీణ్ మాదిగ, కాంతి మాదిగ, కరుణాకర్ మాదిగ, ప్యాట యాకన్న మాదిగ, మహేందర్ మాదిగ, నక్క వంశీ మాదిగ, మధు మాదిగ, ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో వివక్షపై సీపీఐ వినూత్న నిరసన

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణా పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపై సోమవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో సిపిఐచేతిలో చిప్పలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణా పట్ల సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని,నిర్లక్ష్యానికి గురైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించలేదన్నారు.లక్షలాదిమంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, ఎస్.జ్యోతి, ఆదరి శ్రీనివాస్, తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు,యేషబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి,కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, కండె నర్సయ్య, ఎదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, కామెర వెంకటరమణ, గోకన రాజయ్య, దామెర సుదర్శన్, రాజారపు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా స్టోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



సోమిరెడ్డిలో ఆసరా స్టోర్‌ను ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహాయ సహకారాలతో డార్స్ ఆర్గనైజేషన్ పార్ట్నర్షిప్ జిడబ్ల్యుఎంసి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆసరా స్టోర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆసరాస్టోర్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆసరా స్టోర్ ప్రారంభోత్సవ సందర్భంగా మహిళలకి ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలిచిన వారికి చైర్మన్ రాజేష్‌బాబు, మహిళా సంఘం నాయకురా లు శ్రీవిద్య , చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బాకీ బైరెడ్డి , చేతుల మీదుగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ డాక్టర్ మంద అశోక్ కుమార్, కాజీపేట మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీవిద్య, క్రైస్తవ సంఘం ట్రినిటీ క్రిస్టియన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ బిషప్ జాన్ మార్కండేయ, ఆసరా స్టోర్ కమ్యూనిటీ మిత్ర ఆలేటి నవనీత మహిళలు మహిళా సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, ఎన్జీవో ప్రతినిధులు హాజరైనారుపాల్గొన్నారు .

## అబాకస్‌లో జాతీయస్థాయికి పీవీఆర్ విద్యార్థిని

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



2న హైదరాబాదులోని పిఎన్ ఆర్ హైస్కూల్ కేంద్రంలో విశ్వం ఎజుటెక్ వారు ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో పివిఆర్ పాఠశాల నుండి స్టార్ జూనియర్ విభాగంలో రెండవ తరగతి విద్యార్థిని సూదగాని స్నితిక, సీనియర్ విభాగంలో ఐదవ తరగతి విద్యార్థిని గద్దం రుద్ర, పాల్గొన్నారు. ఇందులో (పివిఆర్ పాఠశాల నుండి) ఈ పోటీలలో రెండవ తరగతి విద్యార్థిని సూదగాని నాలుగు నిమిషములలో 50 ప్రశ్నలకు సమాధానాలు రాసి మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. గద్దం రుద్ర ఐదవ తరగతి కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అభినందన సర్టిఫికెట్ సాధించినది. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అభినందించారు. ఈ విద్యార్థులకు చక్కగా ట్రైనింగ్ అందజేసిన మాథ్స్ టీచర్ కోల శ్రీనివాస్ ని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## భూకబ్జాదారుల నుండి రక్షణకల్పించాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు విన్నవించిన పద్మశాలీలు**

**నవతెలంగాణ-కమలాపూర్**



భూ కబ్జా దారుల నుండి తమకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేసినట్లు పద్మశాలి కులస్తులు తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రం బీసీకాలనీ చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖితపూర్వ ఫిర్యాదు తో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించినట్లు అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్, ఓటుహక్కుపై కళాజాత

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

భూపాలపల్లి జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు మండలంలోని నాచారం,తాడ్వాయి గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి సిగ్గం శిరీష కళాబృందం సోమవారం ఓటు హక్కు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. మన ఇంటిచుట్టు,పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు దరి చేరవని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సెగ్గం శిరీష, జాడి సుమలత, గడ్డం నాగమణి, కాసా స్వాతి, పులి రాధిక, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, సోదారి సురేందర్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు,ప్రజలు పాల్గొన్నారు.



## దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

ఆర్థిక పునరావాస పథకం క్రింద అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు సోమవారం జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద హైదరాబాద్ దివ్యాంగుల శాఖ మొదటగా జనవరి 23 నుండి ఫిబ్రవరి 2 వరకు దరఖాస్తు గడువు సమయం శనివారంతో ముగిసిందని మళ్లీ హైదరాబాద్ దివ్యాంగుల శాఖ నుండి ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 12వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఫిబ్రవరి 12,2025 లోపు ఆన్లైన్ వెబ్ సైట్ www.tsobmms.gov.in ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హత, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో నేరుగా గానీ, 9652311804లో గానీ సంప్రదించొచ్చని సూచించారు.

## ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్

### యువైఎప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



ఈనెల1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి, కార్మికులకు, అట్ట డుగు వర్గ జాతులకు, విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని యువైఎప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేక ర్లతో మాట్లాడారు. దేశంలో 70 శాతం ప్రజలు వ్యవసాయ రం గంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని దేశంలోని రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా కూడా కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదన్నారు. వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తి వేసే దిశగా, ఆహార భద్రతకు సంబంధించి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారన్నారు. ఎరువుల సబ్సిడీని కూడా బడ్జెట్‌లో తగ్గించారని అన్నారు. సంవత్సరానికి 12 లక్షల రూపాయలకి ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య పేద వర్గాలకు ఒరిగే దేమీ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయిం చకుండా, రాష్ట్ర కార్మిక, రైతులకు తీరని అన్యాయం చేశారన్నారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలకు,పేదల అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్‌లో అతి తక్కువ కేటాయించడం అన్యాయం అన్నారు.

# పథకాలకు కోడ్ అడ్డంకి !

### అర్హుల ఎంపిక పూర్తయినా.. తప్పని ఎదురుచూపులు
### పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లోనే మంజూరు పత్రాల అందజేత
### ఎన్నికల కోడ్ ముగిశాకే మిగతా గ్రామాల్లో అమలు చేస్తారని ప్రచారం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారుతోంది. ప్రభుత్వం జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించి మొదట ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను పూర్తిస్థాయిలో లబ్దిదారులకు మంజూరు చేసింది. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికం షెడ్యూల్ వెలువడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఈ పథకాల అమలుపై స్పష్టత కరువైంది. ఎన్నికలు పూర్తయి కోడ్ ముగిసిన తర్వాతే ఈ పథకాలను మిగతా గ్రామాల్లో అమలు చేస్తారని ప్రచారం సాగుతోంది.

ఎన్నికల హామీల ఆమలులో భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరుకు సన్నద్ధమైంది. అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.మండల వ్యాప్తంగా నాలుగు పథకాలకు మొత్తం 9357 దరఖాస్తులను అధికారులు ఆన్లైన్లో నమోదు చేశారు. రైతు భరోసాకు 6,582,ఇందిరమ్మ ఇళ్లకు 852, ఆత్మీయ భరోసాను 1173, రేషన్ కార్డులకు 750 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారుల్లో అర్హుల ఎంపికకోసం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. అర్హుల జాబితాలను గ్రామ సభల్లో ఉంచి ఆమోదం తీసుకున్నారు.అప్పట్లో దరఖాస్తు చేసుకోలేని వారి నుంచి మళ్ళీ కూడా దరఖాస్తులు తీసుకున్నారు.

**మండలానికి ఒక గ్రామంలోనే అమలు**

ఈ నాలుగు పథకాలను ముందుగా ప్రతి మండలంలో ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేశారు. మండలంలో నాచారం గ్రామాన్ని ఎంపిక చేసి జనవరి 26న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించారు. రైతు భరోసా సాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు పైలెట్ ప్రాజెక్టీగా ఎంపిక చేసిన గ్రామాల్లోనే పథకాలను అమలు చేసిన ప్రభుత్వం మిగతా గ్రామాల్లో అమలు విషయం పై స్పష్టత ఇవ్వలేదు. అర్హులందరికీ ఒకేసారి ఇస్తారా...! లేక విడు వారీగా ఇస్తారా అనేదానిపై కూడా ఎలాంటి ప్రకటనా చేయలేడు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నియోజకవర్గానికి 1,500 ఇళ్లు మొదటి విడతలో ఇస్తామని చెప్పారు. మిగతా గ్రామాల్లో ఎవరికి ఎప్పుడిస్తారు.. ఎవరికి ఇస్తారు.. ఏ పద్ధతిలో ఎంపిక చేస్తారు అనే విషయంపై అర్హులు అయోమయంలో ఉన్నారు.

**ప్రజల్లో అనుమానాలు....**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ కు ముందే పైలెట్ ప్రాజెక్టుల కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పథకాలు ప్రారంభించారు.ఎన్నికల కోడ్ ఉన్నందున కొత్తగా ఎలాంటి పథకాలు ప్రారంభించ వద్దనే నిబంధన ఉంది. అంతకుముంచే ప్రారంభించిన పథకాలను అమలు చేస్తారని, ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీన ముగుస్తుందని.. ఆ తర్వాతే అమలు చేస్తారనే చర్చ సాగుతోంది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వస్తేనే పథకాల అమలుపై ప్రజలను అనుమానాలు నివ త్తి అవుతాయి.

## మినీ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెకు అన్ని ఏర్పాట్లు

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ప్రతి సంవత్సరం కొమరం భీమ్ కాలనీ లో జరుగుతున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆదివాసి జిల్లా అధ్యక్షులు మాడే కుమార్ సోమవారం తెలిపారు. మండలంలోని ఆదివాసి గిరిజనులతో పాటు ప్రతి ఒక్కరూ ఈ సమ్మక్క సారలమ్మ జాతర సందర్శించి మొక్కలు చెల్లించుకుంటారని అన్నారు.

## రోడ్డు పోసి అక్రమ వసూళ్లు ?

**నవతెలంగాణ-టేకుమట్ల**



బోర్నపల్లి కిష్టంపేటలోని మానేరు వాగులో మూడు నెలలుగా కొంతమంది వ్యక్తులు అధికారుల ప్రమేయం లేకుండా మట్టి రోడ్డు పోశారు. అక్కడ ఒక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసుకున్నారు. వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టారు. టేకుమట్ల మండలం ఆనుకొని ఉన్న ప్రాంతాల నుంచి వాహనదారులు సుల్తానాబాద్, పెద్దపల్లి కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు బోర్నపల్లి, కిష్టంపేట మానేరు వాగులో పోసిన మట్టి రోడ్డు ప్రధాన రహదారి. దీంతో వారి ఆగడాలకు తావు లేకుండా పోయింది. దాదాపు రోజుకు లక్ష రూపాయల పై వాహనదారుల నుండి వసూలు చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. మానేరులో అక్రమవ సలూల్ల దోపిడిని ఆపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## 'లక్ష డప్పులు-వేల గొంతుకలు' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-రేగొండ**

లక్ష డప్పులు... వేల గొంతులు హలో మాదిగ చలో హైదరాబాద్ గోడపత్రికను సోమవారం రేగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్, మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రొంటాల వెంకటస్వామి, మోరే బిక్షపతి, రొంటాల చిరంజీవి, మల్యాల భద్రయ్య పాల్గొన్నారు.

### తీన్మార్ మల్లన్న టీం సంపూర్ణమద్దతు

**భూపాలపల్లి టౌన్ :** ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ లక్ష డప్పుల వేల గొంతులు సభకు తీన్మార్ మల్లన్న టీం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జయ శంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవి పటేల్ మాట్లా డారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు నిర్విరామమైన పోరాటం చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జయశంకర్ భూ పాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి పాల్గొని మద్దతు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాది గ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాది గ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ,ఎంఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ నియో జకవర్గ ఇన్చార్జ్అంతడుపుల సురేష్ మాదిగ, ఎంవైఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్అంబాల అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

**మల్హర్‌రావు :** వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ పిలు పునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు మహా ప్రద ర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్య క్షులు చిట్యాల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, వర్కింగ్ ప్రెసి డెంట్ గద్దల మహేష్, ఉపాధ్యక్షులు చిపెల్లి చిన్ని, గద్దల రమేష్, నీలాల రాజు, సమ్మయ్య, సతీష్, రాఖి పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు తుడుం దెబ్బ పూర్తి మద్దతు

**గోవిందరావుపేట :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ నిర్వహిస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి తుడుందెబ్బ పూర్తి మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. సోమవారం మండలంలోని గ్రామంలో కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత కృష్ణ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న రాష్ట్ర రాజ ధాని హైదరబాద్‌లో జరగబోవు లక్షల డప్పు లు కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్య క్షులు వట్టం జనార్ధన్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రామ ణాల లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ ఆదివాసి సంఘాల రాష్ట్ర సమన్వయ కర్త పుట్ట రవిమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్, నాయక పోడ్ దెబ్బ ములుగు నియోజక వర్గ అధ్యక్షులు ఎర్నే ధనుంజయ్ నాయక పోడ్ తుడుం దెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మి కాంత, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆదివాసి కో ఆర్డినేషన్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ములుగు జిల్లా ప్రజా సంఘాల జెఎసి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**మహదేవపూర్ :** సూరారం గ్రామంలో ఎమ్మెస్పి మహాదేవపూర్ మండల అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డబ్బులు వేయి గొంతుకల మహా ప్రదర్శన సభను విజయవంతం చేయడం కోసం సోమవారం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు తోడిచెర్ల దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మం డల సహాయ కార్యదర్శి తోడు చర్ల బాలమల్లు, ఎనగందుల సుందర్, పుల్యాల దుర్గయ్య. పుల్లెల సారయ్య. పుల్యాల వీరయ్య. పుల్యాల మల్లయ్య. పుల్యాల వెంకటేష్. తోడు చర్ల సుమన్. తోడు చర్ల రవి. పుల్లెల దుర్గయ్య. పుల్యాల పోచయ్య. తోడుచెర్ల మల్లక్క. తోడుచెర్ల లచ్చక్క. కాలువ బానయ్య. కాలువ జగదీష్. ఆత్మారి మహేష్. ఆత్మారి కొమ్మలి. పుల్లెల పెంటయ్య. పుల్యాల మహేష్ పాల్గొన్నారు

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

**మంగపేట :** మండల కేంద్రమైన మంగపేటలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆద్వర్యంలో సోమవారం లక్షలాది డప్పులు-వేలాది గొంతుకల వాల్‌పోస్టర్‌లను, కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు మండల ఇంచార్జి వెంపెల్లి శంకర్ హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ, లంజపెల్లి ముత్యాలు మాదిగ, సీనియర్ నాయకులు నైనారపు కేశవులు మాదిగ, ఎల్పీ.శ్రీను మాదిగ, జర్నలిస్ట్ ఫోరమ్ మండల అధ్యక్షులు యాసం హరీష్, ఎల్పీ రవికుమార్, ఎల్పీ సారయ్య, ఎల్పీ ఆదినారాయణ, గోనె కృష్ణ పాల్గొన్నారు.